LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,163 | పేజీలు -12 | శనివారం - 11 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-







## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు


- ఒక్క తప్పు చేసినా యుద్ధం మొదలే
- అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఇరాన్ చుట్టూనే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తెలిపారు.



వాషింగ్టన్: అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఇరాన్ చుట్టూనే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తెలిపారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మరలుతున్న నౌకలు

- ఇరాన్, అమెరికా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో మొదట ఇరాన్ హర్మూజ్ జలసంధిని తెరిచింది. కానీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారియి.



ఇరాన్, అమెరికా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో మొదట ఇరాన్ హర్మూజ్ జలసంధిని తెరిచింది. కానీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో పరిస్థితులు మిగతా 2లో

## ఇరాన్ మూడు వర్షన్‌లలో ప్రతిపాదనలు పంపింది

- ఇరాన్ మూడు వర్షన్‌లుగా తన 10 పాయింట్ల ప్రతిపాదనలను పంపించిందని, కానీ ఇస్లామాబాద్ వేదికగా ఈ నెల 11న జరగనున్న చర్చలకు ఏది ప్రాతిపదికగా ఉంటుందనే విషయంలో స్పష్టత లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఇరాన్ మూడు వర్షన్‌లుగా తన 10 పాయింట్ల ప్రతిపాదనలను పంపించిందని, కానీ ఇస్లామాబాద్ వేదికగా ఈ నెల 11న జరగనున్న చర్చలకు ఏది ప్రాతిపదికగా ఉంటుందనే మిగతా 2లో

## 'రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం కోసం కేసీఆర్ రావాలి'



- బీఆర్ఎస్ పార్టీలో చేరడం పక్కా
- రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.
- 10 సంవత్సరాల కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ పాలన తిరోగమనంలో నడుస్తుందని వెల్లడించారు.
- నష్టపోయిన ప్రతి రైతును గత ప్రభుత్వం ఆదుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ పాలన తిరోగమనంలో నడుస్తుందని వెల్లడించారు.గురువారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతును గత ప్రభుత్వం ఆదుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు. మిగతా 2లో

## సీఎస్ఆర్‌ను ఖర్చులా కాదు..

# భాగస్వామ్యంగా చూడండి

### సత్ఫలితాలు ఇచ్చేలా సీఎస్ఆర్ నిధులు

### నిధులు వినియోగించే రంగాలను మీరే ఎంచుకోండి

### పిల్లలకు నాణ్యమైన విద్య అందరి బాధ్యత

### కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి

- కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సమాజాభివృద్ధికి చేసేది ఖర్చులా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.
- ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని.. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు.అయితే కంపెనీలు సీఎస్ఆర్ కింద చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు
- ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకునేలా తయా రు చేయగలమన్నారు.
- రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో 44 శాతం హైదరాబాద్ నగరంలోనే ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని సీఎం అన్నారు.
- కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని చెప్పారు.



కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సమాజాభివృద్ధికి చేసేది ఖర్చులా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని.. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగి ంచాలని సూచించారు. అయితే కంపెనీలు సీఎస్ఆర్ కింద చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను మిగతా 2లో

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయం




- బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుంది
- కల్వకుంట్ల కవిత పార్టీకి రేవంత్ రెడ్డే స్పాన్సర్
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకోవడం తొందరపాటుతో తీసుకున్న నిర్ణయమని తెలిపారు. జీవన్ రెడ్డి అంటే తనకు చాలా గౌరవమని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ బీజేపీలో చేరారు. పార్టీ కండువా కప్పి కమలం పార్టీలోకి ఎంపీ అరవింద్ ఆహ్వానించారు. మిగతా 2లో

## నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాల్లో ఒకటిగా నేను దీనిని భావిస్తాను.

### నారీశక్తి బలోపేతానికి సమష్టి కృషి!

- దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామి
- నారీ శక్తి వందన్ అధినియం
- మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాలి
- జాతీయ ప్రయోజనాలే పరమావధి
- మరికొన్ని రోజుల్లో దేశంలోని అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణంతో సందడి మొదలు కాబో తున్నది.



మరికొన్ని రోజుల్లో దేశంలోని అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణంతో సందడి మొదలు కాబో తున్నది. అస్సాం ప్రజలు రొంగాలి బిహు జరుపుకొంటే, ఒడిశా ప్రజలు మహా బిషుబ పాన సంక్రాంతి నిర్వహిస్తా రు.పశ్చిమ బెంగాల్లో పొయిలా బైశాఖి బెంగాలీల నూతన సంవత్సరానికి మిగతా 2లో

## ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకుడు జీవన్ రెడ్డి



- ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు.
- జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
- కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది.

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి మిగతా 2లో

## అక్షరమే ఆయుధంగా

# ప్రతి విద్యార్థి ఎదగాలి

### రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి..

- సీతారామకు నిధులు కేటాయించాం..
- కేసీఆర్ హయాంలోని పదేళ్ల వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.
- విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.



## ముందు వాటికి సమాధానం చెప్పు




- పొంగులేటిపై ఆధారాలు చూపండి
- ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేదు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ 14 సార్లు బి-ఫామ్ ఇచ్చిందని పరిస్థితులను బట్టి ముందుకు వెళ్ళాలన్నారు.

మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

## పొంగులేటి.. పొగరు తగ్గించుకో,

# నీ చిట్టా నా దగ్గర ఉంది

### పొంగులేటి బాంబులు తుస్సుమన్నాయి..

### హైడ్రా కేవలం పేదల ఇళ్లపైకేనా?

### ఆరోజు ఎందుకు మౌనంగా ఉన్నారు?

- తెలంగాణ రాజకీయాల్లో మైనింగ్ అక్రమాల వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన 'రాఘవ కన్స్ట్రక్షన్స్' మైనింగ్ లూటీపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- పొంగులేటి తన 'పొగరు' తగ్గించుకోవాలని హితవు పలికిన హరీష్ రావు, అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు.
- రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు సంబంధించిన మైనింగ్ వ్యవహారాలపై మంత్రి పొంగులేటి చేస్తున్న బుకాయింపులను హరీష్ రావు ఎండగట్టారు.
- 'అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనింగ్ మంత్రి స్వయంగా రాఘవ కన్స్ట్రక్షన్స్‌పై అక్రమ మైనింగ్ కేసులు పెట్టామని, పెనాల్టీలు వసూలు చేశామని చెబుతుంటే.. పక్కనే కూర్చున్న పొంగులేటి ఆరోజు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు.
- 12 రోజుల తర్వాత ఇప్పుడు తనకు ఆ మైనింగ్‌తో సంబంధం లేదని చెప్పడం కేవలం తప్పును కప్పిపుచ్చుకోవడమేనని మండిపడ్డారు.



తెలంగాణ రాజకీయాల్లో మైనింగ్ అక్రమాల వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన 'రాఘవ కన్స్ట్రక్షన్స్' మైనింగ్ లూటీపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొంగులేటి తన 'పొగరు' తగ్గించుకోవాలని హితవు పలికిన హరీష్ రావు, అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు సంబంధించిన మిగతా 2లో

## మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వం దగ్గర ప్రణాళిక లేదు




- హనుమకొండ కలెక్టరేట్: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వానికి ప్రణాళిక లేదు అని ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు.
- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వం దగ్గర ప్రణాళిక లేదని అవసరమున్న కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయలేదని అన్నారు.

హనుమకొండ కలెక్టరేట్: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వానికి ప్రణాళిక లేదు అని ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు.గురువారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు

బలగాలు ఇరాన్ చుట్టూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా కారణంతో ఒప్పందం అమలు కాకపోతే మళ్లీ యుద్ధం మొదలవుతుందని, ఒప్పందం కుదరకపోతే ఈ సారి మరింత తీవ్రమైన దాడులు చేస్తామని సూచించారు. ఇరాన్ ఇప్పటికే బలహీనపడిందని.. అవసరమైతే పూర్తిగా నాశనం చేస్తామని, గతంలో ఎవరూ చూడని విధంగా ఇరాన్ పై విరుచుకుపడతామని హెచ్చరించారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదని, హర్మూజ్ జలసంధిని తెరవాల్సిందేనని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి నిప్పులు చెరిగారు. రెండు వారాల తాత్కాలిక యుద్ధ విరామం ప్రకటించిన కొద్ది గంటల్లోనే, ఇరాన్ నిబంధనలను అతిక్రమిస్తే భయంకరమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ 'అమెరికాకు చెందిన అన్ని నౌకలు, యుద్ధ విమానాలు, సైనిక బలగాలు అదనపు ఆయుధ సంపత్తితో ఇరాన్ సరిహద్దుల్లోనే ఉంటాయి. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే దాడులు తప్పవని అన్నారు. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా తుడిచిపెట్టడానికి అవసరమైన ప్రతిదీ మా దగ్గర సిద్ధంగా ఉంది. మేము అనుకున్న నిజమైన ఒప్పందం పూర్తిగా అమలు అయ్యే వరకు మా సైన్యం వెనక్కి రాదు' అని పోస్ట్ చేశారు. ఒకవేళ ఏ కారణం చేతనైనా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, అప్పుడు మళ్లీ అసలైన 'షూటింగ్' మొదలవుతుందని ట్రంప్ అన్నారు. అది ఇరాన్ ఇప్పటివరకు చూడని విధంగా అత్యంత శక్తివంతంగా, భారీగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ దగ్గర అణు ఆయుధాలు ఉండకూడదని, అలాగే హోర్ముజ్ జలసంధిని ఖచ్చితంగా అందరి కోసం తెరిచి ఉంచాలని ట్రంప్ అన్నారు. ప్రస్తుతానికి మా గొప్ప సైన్యం ఆయుధాలను నింపుకుంటూ, విశ్రాంతి తీసుకుంటోందని తెలిపారు. నిజానికి, తమ సైన్యం నెక్ట్స్ విజయం (జశీఅనబవర్) కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని డొనాల్డ్ ట్రంప్ సెటైర్లు వేశారు

## హర్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మరలుతున్న నౌకలు

మరోసారి ఉద్రిక్తంగా మారియి. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనితో జలసంధిని దాటేందుకు వచ్చిన నౌకలు తిరుగుముఖం పట్టాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అమెరికా, ఇరాన్ దేశాలు కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత పలు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. గ్రీక్‌కు చెందిన బల్క్ క్యారియర్ 'ఎన్‌జే ఎర్త్', లైబీరియా జెండా కలిగిన 'డేటోనా బీచ్' అనే రెండు నౌకలు ఈ జలసంధిని దాటాయి. అదే సమయంలో 'ఏయూఆర్‌ఓయూఆర్‌ఏ' నౌక ఈ జలసంధిని దాటేందుకు సిద్ధమైన సమయంలో ఉద్రిక్తతలు తిరిగి చోటు చేసుకున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడంతో 250 మందికి పైగా మృతి చెందారు. దీనితో ఇరాన్ హర్మూజ్‌ను మూసివేసింది. దీనితో ముసందమ్ తీరం సమీపంలో ఈ నౌక వెనక్కి మళ్లింది. హర్మూజ్‌ను దాటేందుకు సిద్ధమైన మరిన్ని నౌకలు కూడా వెనుదిరిగినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

## ఇరాన్ మూడు వర్షన్‌లలో ప్రతిపాదనలు పంపింది

విషయంలో స్పష్టత లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా 14 రోజుల పాటు కాల్పుల విరమణకు అమెరికా, ఇరాన్ అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ పంపించిన మూడు వర్షన్‌లలో ఒక దానిని చాట్‌జీపీటీ రాసిందని విమర్శించారు. ఇరాన్ నుంచి వచ్చిన మూడు వేర్వేరు ప్రతిపాదనలు గందరగోళాన్ని సృష్టించాయని అన్నారు. మొదట 10 పాయింట్లతో ఒక ప్రతిపాదన పంపించిందని, అయితే అది చాట్‌జీపీటీ రాసినట్లుగా ఉందని జేడీ వాన్స్ అన్నారు. అలాగే పశ్చిమాసియాలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జార్డ్ కుష్నర్‌లకు ఆ ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. వారు వెంటనే వాటిని తిరస్కరించారని వెల్లడించారు. ఇరాన్ ప్రతిపాదనకు సంబంధించి మరో వర్షన్ కూడా వచ్చిందని, అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనలో దానినే ప్రస్తావించారని తెలిపారు. ప్రతిపాదనలకు సంబంధించిన మూడో వర్షన్ అయితే ఏమాత్రం అంగీకరించలేనిదిగా ఉందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారానే మూడో ప్రతిపాదన తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. లెబనాన్ ఘటనను చూపిస్తూ కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కాకుండా చూసే బాధ్యత ఇరాన్‌దే అన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో అమెరికా బృందం చర్చల్లో పాల్గొంటుంది.

## 'రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం కోసం కేసీఆర్ రావాలి'

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోలేదు. ప్రజలు కేసీఆర్ 10 సంవత్సరాల పాలన తర్వాత బెటర్ పాలన కావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్‌కు ప్రచార ఆర్భాటాలు తప్ప, ప్రజాహితంగా కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా అమలు చేయలేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. దీని ద్వారానే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వెల్లడించారు .రాష్ట్రస్థాయిలో పోల్చుకుంటే ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సాకారమైందని అన్నారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలనుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. దీనికి కార్యరూపం ఏవిధంగా ఉండాలనేది కేటీఆర్ నిర్ణయిస్తారని, దానికి అనుగుణంగా ముందుకెళతానని పేర్కొన్నారు. 'రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం కోసం కేసీఆర్ రావాలి': మాజీ మంత్రి జీవన్ రెడ్డికాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారురాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం జరగాలంటే మళ్లీ కేసీఆర్ రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల్లో తెలంగాణ ప్రజలు చాలా కోల్పోయారని, మరో మూడు సంవత్సరాల్లో జరిగే నష్టాన్ని నివారించాలంటే బీఆర్ఎస్ నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించిన జీవన్ రెడ్డి.. రైతు సంక్షేమ పథకాలు పూర్తిగా కనుమరుగయ్యాయని అన్నారు. రైతు భరోసా, కేసీఆర్ కిట్, గొర్ల పంపిణీ, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు నిలిచిపోయాయని తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, ఇంకా 20 నుంచి 30 శాతం మంది రైతులకు మాఫీ జరగలేదని వెల్లడించారు.

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయం

ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి మంట పెడతారని విమర్శించారు. ఓట్ల కోసం ఒక పార్టీ అభివృద్ధి పేరుతో మరో పార్టీ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి సంజయ్ అని ఎద్దేవా చేశారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వచ్చిన ఆశ్చర్యం లేదని విమర్శించారు. సంజయ్ ఫ్రస్టేషన్‌లో పనికిమాలిన స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుందని.. ఆ పార్టీకి విధి విధానాలు కరువయ్యాయని ఎంపీ ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర రాజకీయాలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ కవిత చేసే కార్యక్రమాలకు, పార్టీ కార్యకలాపాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారని అర్వింద్ ఆరోపించారు.

## ముందు వాటికి సమాధానం చెప్పు

14 సార్లు బి-ఫామ్ ఇచ్చిందని పరిస్థితులను బట్టి ముందుకు వెళ్ళాలన్నారు. జీవన్ రెడ్డి విమర్శలు ప్రజలు పట్టించుకునే పరిస్తితిలో లేరని జవీ రేవంత్ రెడ్డి పోవాలని చెప్పడానికి జీవన్ రెడ్డి ఎవరు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్?కు విమర్శించే ముందు జీవన్ రెడ్డి గతంలో బీఆర్ఎస్?పై చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలన్నారు. ఇవాళ గాంధీ భవన్?లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని ఈ రెండు పార్టీలు రేపైనా కలుస్తాయన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఎవరు బాగుపడ్డది లేదని మార్పు వచ్చింది కాబట్టి బీఆర్ఎస్ పోయిందన్నారు. మంత్రి పొంగులేటిపై వచ్చిన ఆరోపణలపై ప్రూఫ్స్ ఉంటే అప్పుడు కాంగ్రెస్ ఆలోచిస్తుందన్నారు. పొంగులేటి పై విమర్శలు చేయడం కాదు ఆధారాలు ఉంటే గాంధీ భవన్?కు వచ్చి ఇవ్వాలన్నారు. ఆధారాలు తీసుకొని వస్తే నేను చర్చకు సిద్ధం అన్నారు. పస లేని ఆరోపణలు చేయొద్దని నాదర్?గుల్ భూముల కుంభకోణం బీఆర్ఎస్ హయంలోనే జరిగిందని ఆరోపించారు. మా మీద బట్ట కాల్చి వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ దోపిడీ గురించి ప్రజలకు అర్థమైందన్నారు. మంత్రులపై ఆరోపణలు సరికాదని హరీశ్ రావు వద్ద ఆధారాలు ఉంటే తీసుకురావాలన్నారు.

## మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వం దగ్గర ప్రణాళిక లేదు

విలేకరుల సమావేశంలో రవీందర్ రావు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోళ్ల పై ప్రభుత్వం దగ్గర ప్రణాళిక లేదని అవసరమున్న కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయలేదని అన్నారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నలను ఎక్కడికి తరలిస్తామనే విషయం అధికారులకు స్పష్టత లేదని అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచిపోయారని అన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను మరిచిపోతే వారు ఆందోళన బాట పడుతుంటే వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని వారికి అండగా నిలిచినందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. రెండున్నర ఏండ్ల నుంచి అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్, కో ఆర్డినేటర్స్ తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు నాయీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్‌ను ఖర్చులా కాదు.. భాగస్వామ్యంగా చూడండి

అందిపుచ్చుకునేలా తయా రు చేయగలమన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.

నిధులు స్థానికంగానే వినియోగించాలి

రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో 44 శాతం హైదరాబాద్ నగరంలోనే ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని సీఎం అన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని చెప్పారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకోసం నియమించామని తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సూచించారు. రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ఇప్పటికే ముందుకు వచ్చాయంటూ ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలిపారు.

మమ్మల్ని ఇలా ఎవరూ సంప్రదించలేదు..

సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటివరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని కంపెనీల ప్రతినిధులు చెప్పారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న సీఎంకు అభినందనలు తెలిపారు. పాఠశాల విద్య, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణపై వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షాయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధారెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణారెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్‌రెడ్డి, నాదం ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, కామినేని భాస్కర్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికొలస్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో బుధవారం రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల 'సాస్కీ' నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను 'ఏపీ లింక్' ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు. "జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్‌పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

# పొంగులేటి.. పొగరు తగ్గించుకో, నీ చిట్టా నా దగ్గర ఉంది..

మైనింగ్ వ్యవహారాలపై మంత్రి పొంగులేటి చేస్తున్న బుకాయింపులను హరీష్ రావు ఎండగట్టారు. "అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనింగ్ మంత్రి స్వయంగా రాఘవ కన్స్ట్రక్షన్స్‌పై అక్రమ మైనింగ్ కేసులు పెట్టామని, పెనాల్టీలు వసూలు చేశామని చెబుతుంటే.. పక్కనే కూర్చున్న పొంగులేటి ఆరోజు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు. 12 రోజుల తర్వాత ఇప్పుడు తనకు ఆ మైనింగ్‌తో సంబంధం లేదని చెప్పడం కేవలం తప్పును కప్పిపుచ్చుకోవడమేనని మండిపడ్డారు. ఈ మైనింగ్ వ్యవహారంపై రెవెన్యూ, విద్యుత్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారని హరీష్ రావు వెల్లడించారు. ఈ నాలుగు శాఖల అధికారులు కూడా అది అనుమతులు లేని 'ఇల్లీగల్ మైన్' అని తేల్చారని, రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు నోటీసులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇచ్చిన నోటీసులను పొంగులేటి ఉద్యోగులే సంతకం పెట్టి తీసుకున్న డాక్యుమెంట్లు తన వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. "మైనింగ్ ప్రాంతంలోని కంటైనర్ మీద రాఘవ కన్స్ట్రక్షన్ పేరు, కాంగ్రెస్ పార్టీ జెండా ఎందుకు ఉన్నాయి? బీఆర్ఎస్ పార్టీ ఈ అక్రమాలను నిలదీయగానే రాత్రికి రాత్రే ఆ పేరు కనబడకుండా పెయింటింగ్ ఎందుకు వేశారు?" అని హరీష్ రావు నిలదీశారు. పొంగులేటి అబద్ధాలు చెబుతూ మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పొంగులేటిని 'పొగరులేటి' , 'పొంగు లూటీ' అని సంబోధిస్తూ, ఆయన అక్రమాల చిట్టా మొత్తం తన దగ్గర ఉందని హెచ్చరించారు. నాదర్గుల్ భూముల విషయంలో కూడా పొంగులేటి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీష్ రావు ఆరోపించారు. 2016లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూములను నిషేధిత జాబితాలో పెట్టిందని, వాస్తవాలను దాచిపెట్టి చిల్లర కథలు చెబుతున్నారని మండిపడ్డారు. తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని, మంత్రి ఇప్పటికైనా బుకాయింపులు మానుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో 'బాంబులు' పేలుస్తానన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం జరిగిన మీడియా సమావేశంలో పొంగులేటి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' చుట్టూ జరుగుతున్న వివాదాలను ఆయన ప్రస్తావించారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు గుర్తు చేశారు. "తమ కేబినెట్ మంత్రే కంపెనీలో అవినీతి జరుగుతోందని తమ అధికారులే గుర్తించారని సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. మరి ఇప్పుడు సీఎం చెప్పింది తప్పా? లేక మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా, ఆ మైన్ తనది కాదని అసెంబ్లీలో మంత్రి ఎందుకు చెప్పలేదని నిలదీశారు. మంత్రి పొంగులేటిని "పొంగులూటి" అని సంబోధిస్తూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "రెండున్నరేళ్లుగా సదరు భూమిని ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? అది ప్రభుత్వ భూమి అని తెలిసినా హైడ్రా (న్ణ=ూ) ఎందుకు మౌనంగా ఉంది?" అని అడిగారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను కూల్చడానికే ఉందా? ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న మంత్రి కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన సవాల్‌పై స్పందిస్తూ.. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, చర్చకు సిద్ధమని హరీశ్ రావు స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీకి అధికారులు ఇచ్చిన నోటీసులే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం రాజకీయ విమర్శలు చేస్తూ కాలక్షేపం చేయకుండా, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి తన కంపెనీపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు. గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకో.. పంచుకో.. తినుకో.. అనే కాన్సెప్ట్‌తోనే రాష్ట్రంలో చంద్రబాబు పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు.

# నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాల్లో ఒకటిగా నేను దీనిని భావిస్తాను.

నాంది పలికితే కేరళలో సంబరంగా విషు పండగ నిర్వహిస్తారు. తమిళనాడులో పుత్తాండు పర్వదినా న్ని, పంజాబ్ సహా ఉత్తర భారతంలోని ఇతర ప్రాంతాల్లో బైశాఖీ వేడుకను చేసుకుంటారు. ఇవన్నీ ఆశాభావాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. దేశ విదేశాల్లో ఈ వేడుకలను నిర్వహించుకొనే వారందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పవిత్ర ఉత్సవాలు అందరి జీవితా ల్లోనూ ఆనందాన్నీ, సౌభాగ్యాన్నీ తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఏప్రిల్ 11 నుంచి మహాత్మా పూలే 200 జయంత్యుత్సవాలను మనం ప్రారంభించుకుంటున్నాం. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్కు యావత్ భారతదేశం నివాళి అర్పి స్తుంది. ఈ ప్రత్యేక సందర్భాలే కాకుండా, మన హృద యాలూ, ఆలోచనలూ పునర్నవీకరణ స్ఫూర్తితో నిండిన వేళ.. మన దేశం మరో చారిత్రక విజయం ముంగిట నిలబడింది .ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్టం చేసుకోవడానికి, సమానత్వం, సమ్మిళిత్వం దిశగా మన సమష్టి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి లభించిన గొప్ప అవకాశమిది. మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదించేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనిని ఓ శాసనపరమైన కార్యక్రమంగా పేర్కొంటే ఈ బిల్లు ప్రాధా న్యాన్ని తగ్గించినట్టే అవుతుంది. భారత్లోని కోట్లాది మహి ళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబం. మహిళలు అభివృద్ధిసాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవి, అమూల్యమైనవి. ప్రతి రంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు నేడు భారత్ కేంద్రంగా మారింది. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి కళల వరకు దేశా భివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్యసేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళిత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు, ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ సమా జంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజ కీయ రంగంలో, శాసనసభల్లో వారికి ప్రాతినిధ్యం లభించ లేదు. ఇది దురదృష్టకరం. పరిపాలనలో, నిర్ణయాధికారం లో మహిళలు భాగస్వాములైతే వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవుతాయి. రానున్న అంటే 2029లో లోక్సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయడం అనివార్యం. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చాయి.

# అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలి

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

# ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే నాయకుడు జీవన్ రెడ్డి

సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్ధాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు..

కాంగ్రెస్‌లోనే కొనసాగారు..

2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో (అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి) సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు. అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు.

## మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..



వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవించిన శ్రీహరి రావు.

నిర్మల్, సారంగాపూర్ లో ఏర్పాటుకు ఆదేశాలు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10 (లోకల్ గైడ్):నిర్మల్ నియోజకవర్గంలో మొక్కజొన్న, జొన్న పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో మొక్కజొన్న పంటను విస్తారంగా రైతులు సాగు చేశారని కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం పది కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు శ్రేయస్కారంగా ఉంటుందని పేర్కొన్నారు. స్పందించిన మంత్రి మొదటి విడుతగా నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జొన్న పంట కొనుగోలు రాష్ట్రంలో ఎక్కడ కేంద్రాలు ప్రారంభించలేదని, త్వరలోనే నిర్మల్ జిల్లాలో జొన్న పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన రాష్ట్రమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఏప్రిల్ - 10:లోకల్ గైడ్ :నేడు (శనివారం) నిర్వహించు జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (శనివారం) ఉదయం గం.9-00 లకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలంకరణ నిర్వహించనున్నట్లు, ఇట్టి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కూసుమంచి మండలం చేగొమ్మ లో గోదాము ప్రారంభం సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్

రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..

ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నాం

రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి పన్నెండు వేలు ఇస్తున్నాం..



కూసుమంచి:లోకల్ గైడ్ :ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చాము..రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త



పాస్ పుస్తకాలు ఇచ్చాముకొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారుఎవరు ఎన్ని కారుకూతలు కూసిన భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వం ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారు..ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందిసన్న వడ్లకు మద్దతు ధర తో పాటు ఐదు వందలు బోనస్ ఇస్తున్నాం..సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపించకుండా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం..

## కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది.



ఖమ్మం :లోకల్ గైడ్ :కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు మరో ముందడుగు పడింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ యూసీఐడీ నిధుల నుండి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, సౌకర్యాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి తో పాటు ఏ ఈ శమ నాయకులు, గౌస్, షౌకత్, రమా, నజీమా, ఆయుష, షాహిన్, కృష్ణ, షమీంమ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే :-



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10 ( లోకల్ గైడ్):ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 64000/- రూపాయల సీఎం సహాయనిది చెక్కును లబ్ధిదారుడికి అందజేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. ఖానాపూర్ మండలానికి చెందిన అసీన బేగం గారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు, సీఎం సహాయనిది ద్వారా రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10(లోకల్ గైడ్):ఈ రోజు భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారి చేతుల మీదుగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.అంగన్‌వాడీ సిబ్బందికి అందించిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ మరియు ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని సమయానికి నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేయడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలి

రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి . రైతు సంఘం



నల్గొండ మండల(లోకల్ గైడ్): మహాసభ నల్లగొండలోని సుందరయ్య భవనంలో శు క్రవారం నిర్వహించారు . ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మహాసభ లో ప్రతినిధుల్ని ఉద్దేశించి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రాల్లో పోసినప్పటికీ అధికారులు అధికారం రైతాంగమంతా ఆరుగాలం కష్టం చేసి పంటను వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోసినప్పటికీ అధికారులు త్వరితగతిన బస్తాలను, లారీలను ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ మండలంలోని అనేక వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లు మాచర్ వచ్చినా సరే తాలుపట్టాలని రైతులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. గత సీజన్ సన్న వడ్లకు నేటికీ బోనస్ రైతుల అకౌంట్లో వేయలేదని, ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ కనీసం రైతుల దుస్థితి పట్టించుకున్న నాథుడు లేడని ప్రభుత్వాన్ని విమర్శించారు. కొనబోతే కొరవి అమ్మబోతే అడవి అన్న చందం లాగా రైతుల పరిస్థితి నెలకొందిఅన్నారు. టైం కు సరిపడా యూరియా అందించలేని రాష్ట్ర ప్రభుత్వం కనీసం వచ్చే సీజన్ కైనా ముందస్తు ప్రణాళిక ప్రకారం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీలను వెంటనే అందజేయాలని,ఇచ్చిన పరికరాలకు రిపేర్లు వస్తే ఆ కంపెనీ టెక్నీషియన్స్ వెంటనే స్పందించి రిపేర్లు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 14 తేదీ న ఏచూరి గార్డెన్లో రైతు సంఘం జిల్లా మహాసభలు పెద్ద ఎత్తున జరగనున్నాయి.రైతుల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించుకొని ప్రణాళికని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది ఈ మహాసభని రైతులు విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.మహాసభ అనంతరం నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఏపూరి జానయ్య ప్రధాన కార్యదర్శిగా దొండ కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులుగా బిట్ల వెంకట్ రెడ్డి కుద్దాల భూపాల్ సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్ కుందారపు సైదులు సభ్యులుగా విజయ రెడ్డి నాగేశ్వర్ ఆవుల యాదయ్య సత్తయ్య బత్తుల బక్కయ్య సైదాచారి తదితరులు ఎన్నికయ్యారు.


## విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి మండలానికి చెందిన 191 మందికి మొత్తం 58 లక్షల 58 వేలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు

పంపిణీపేదవాళ్లకు పూర్తిగా అండగా ఉంటూ వైద్యానికి గతంలో కంటే రెట్టింపు ఖర్చు చేస్తున్న

ప్రభుత్వంకూసుమంచి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



కూసుమంచి, ఏప్రిల్- 10:లోకల్ గైడ్ :విద్యకు, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఎక్కువ నిధులు వెచ్చిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి కూసుమంచి మండలానికి చెందిన 191 మందికి మొత్తం 58 లక్షల 58 వేలు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యానికి, విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా ప్రతి పేదవానికి భరోసా కల్పించి ఆరోగ్య విషయంలో ఎవరికైనా అనారోగ్యం కలిగిన సందర్భంలో పూర్తిగా అండగా ఉండి ఎన్ని కోట్లు ఖర్చు అయినా వెనకడుగు వేయకుండా వెచ్చిస్తున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే రెండు రెట్లు అదనంగా పేదలకు భారం కాకుండా వైద్యానికి ఖర్చు చేస్తూ పేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తున్నదని, ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి చేయూత అందిస్తూ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే ప్రాణాలకే ముప్పు మంజీరా పైప్‌లైన్ రోడ్డుపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

వాహనదారులను ఆపి భద్రతపై సూచనలు

నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని హెచ్చరిక




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (లోకల్ గైడ్): హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యంగా రోడ్లపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను నేరుగా రోడ్డుమీదే ఆపి హెచ్చరిస్తూ ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీసులు చర్యలకు దిగారు. మంజీరా పైప్‌లైన్ రోడ్డుపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో హెల్మెట్ లేకుండా వెళ్తున్న వారిని ఒక్కొక్కరిని ఆపి ప్రమాదాల తీవ్రతను వివరించారు. తల గాయాలే రోడ్డు ప్రమాదాల్లో ప్రధాన కారణమవుతున్న నేపథ్యంలో హెల్మెట్ ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేశారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చిన్న ప్రమాదం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. ట్రాఫిక్




నిబంధనలు పాటించడం వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ బాధ్యత కూడా అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్. విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని తెలిపారు. క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం నష్టం కలిగిస్తుందని, హెల్మెట్ వాడకం ద్వారా అనేక ప్రమాదాల్లో ప్రాణాలు నిలబెట్టుకోవచ్చని పేర్కొన్నారు.ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, రాబోయే రోజుల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్సై రాములు, ఎస్సై జి. మల్లన్న, ఏఎస్సై మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తూ హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యండ పొద్దుతిరుగుడు కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం: బీఆర్ఎస్ ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 10: సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్ల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.మాజీ మంత్రి టీ.హరీశ్ రావ్ ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు చిన్నకోడూరులోని పొద్దుతిరుగుడు మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాముని శ్రీనివాస్, రైతులు పంటను తెచ్చి 20 రోజులు దాటినా కొనుగోళ్లు పూర్తిస్థాయిలో జరగడం లేదని తెలిపారు.హమాలీల కొరతను చూపిస్తూ లారీలలోని ధాన్యాన్ని గోదాములకు దిగజార్చకుండా అధికారులు ఆలస్యం చేస్తున్నారని, తూకాలు వేయక రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఇది దళారులతో ప్రభుత్వం కుమ్మక్కై చేసిన చర్యలా అనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని, రైతు భరోసా కల్పించలేకపోతుందని విమర్శించారు. రైతు భీమా చెల్లింపుల్లో కూడా నిర్లక్ష్యం కొనసాగుతోందని అన్నారు.గతంలో కె.చంద్ర శేఖర్ రావ్ ప్రభుత్వం, అలాగే హరీష్ రావు నాయకత్వంలో కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా పంట కొనుగోలు చేసిన ఘనత ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, ఉపసర్పంచ్ కన్నారెడ్డి, కొలను రఘువర్మ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్పొరేషన్ లో అన్ని వ్యాపార సంస్థలు వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి ,రెన్యువల్ చేసుకోవాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10. (లోకల్ గైడ్).నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు , ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కమిషనర్ శరత్ చంద్ర ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ నగరంలోని వ్యాపారులు , ఆస్తి యజమానులు తమ బాధ్యతలను సమయానికి నిర్వర్తించాలని కోరారు.ట్రేడ్ లైసెన్సుల విషయమై, నగరంలోని అన్ని వ్యాపార సంస్థలు వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లైసెన్సులను తప్పనిసరిగా రీన్యువల్ చేసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, అటువంటి వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.అలాగే, ఆస్తి పన్ను విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 5% రిబేట్ అవకాశాన్ని వినియోగించుకొని, నగరంలోని అన్ని ఆస్తి యజమానులు తమ పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ కార్యాలయానికి వచ్చి ఆస్తి పన్ను చెల్లిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నల్గొండ నగర అభివృద్ధి మౌలిక వసతుల మెరుగుదలకు ప్రతి పౌరుడు సహకరించాలని, ట్రేడ్ లైసెన్సులు కలిగిన వారు లైసెన్సులను రీన్యువల్ చేసుకోవాలని, ఆస్తి యజమానులు 5% రిబేట్‌ను వినియోగించుకొని పన్నులు చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అందరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.

## నిర్మల్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు

166 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (లోకల్ గైడ్) ఈ సందర్భంగా రాంజీ గోండ్ 166 వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి నివాళి అర్పిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి.భూక్యా రమేష్ మాట్లాడుతూ. ఆడబిడ్డల హక్కుల కోసం పోరాడిన వీరుడు 1857 తిరుగుబాటు సమయంలో ఆంగ్లేయులను గడగడలాడించిన సమరయోధుడు. రాంజీ గోండు చరిత్రను పాఠ్య పుస్తకాలు చేర్చాలని. ఈ పోరాట యోధుడు చరిత్ర భారత స్వతంత్ర సంగ్రామంలో ఒక మైలురాయని అయినా చరిత్ర త్యాగం హాజరామ రమమైనవని భవిష్యత్ తరాలకు తెలిసివిధంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో 20 ఎకరాల్లో మ్యూజియం ఏర్పాటు చేయాలని. కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ రెడ్డి కోట్ల నారాయణ డి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ దుర్గే అనంతరావు పాల్గొన్నారు

## ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఖమ్మం కార్పొరేషన్ కాంట్రాక్టర్లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు సంయుక్తంగా నిర్వహించారు.




ఖమ్మం :లోకల్ గైడ్ : చలివేంద్రాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజమున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రజలకు మజ్జిగ మరియు శుద్ధి చేసిన తాగునీటిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కమిషనర్ కూడా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన నీటిని అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లు, పసుపులేటి వెంకటేశ్వరరావు, యస్. శ్రీ హరి రాజు,బండి సతీష్,బత్తుల తిరుమలరావు,పొనుగొంటి శ్రీధర్, కిషోర్, తమ్మిశెట్టి వెంకటనారాయణ,పాలకుర్తి కృష్ణ,మద్రి రమేష్,ఏలూరి జుగల్ కిషోర్, బి. సాయి ప్రసాద్,రావూరి రమేష్, టి. అప్పి రెడ్డి, డి. రాంబాబు,కె. రాధాకృష్ణ,యన్. బాలకృష్ణ, పి. మోహన్, వంగ సతీష్,జె. మోతిలాల్,సాయి ప్రసన్న ఇండస్ట్రీస్, వి. వెంకటాద్రి నాయుడు, వి. వీరా రెడ్డి, కుంచపు వెంకన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పిల్లల మరి వెంకటేశ్వర్లు,నారాయణ రావు , వెంకట్ రెడ్డి, హరి బాబు, చైతన్య కిషోర్, మమత, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు 166 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (లోకల్ గైడ్) ఈ సందర్భంగా రాంజీ గోండ్ 166 వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి నివాళి అర్పిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి.భూక్యా రమేష్ మాట్లాడుతూ. ఆడబిడ్డల హక్కుల కోసం పోరాడిన వీరుడు 1857 తిరుగుబాటు సమయంలో ఆంగ్లేయులను గడగడలాడించిన సమరయోధుడు. రాంజీ గోండు చరిత్రను పాఠ్య పుస్తకాలు చేర్చాలని. ఈ పోరాట యోధుడు చరిత్ర భారత స్వతంత్ర సంగ్రామంలో ఒక మైలురాయని అయినా చరిత్ర త్యాగం హాజరామ రమమైనవని భవిష్యత్ తరాలకు తెలిసివిధంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో 20 ఎకరాల్లో మ్యూజియం ఏర్పాటు చేయాలని. కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ రెడ్డి కోట్ల నారాయణ డి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ దుర్గే అనంతరావు పాల్గొన్నారు

# మాదారంలో మొక్కజొన్న సీ సీ ఐ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యండి



-అధికారులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అదేశలు

-సర్పంచ్ అజ్మీరా ఉమానరేష్

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 10 :కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయతీ , చుట్టూ ప్రక్కల గ్రామాల్లో రైతులు రబిసాగులో అధిక మొత్తం లో మొక్కజొన్న వెయ్యడం జరిగింది . ఈ మొక్కజొన్న చివరి దశలో ఉండగా గ్రామ పంచాయతీ ప్రజలు చేతికి వచ్చినా మొక్క జొన్న పంటను దళారుల చేతిపాలు కాకుండా ముందస్తు జాగ్రత్తగా మాదారం కాంగ్రెస్ నాయకులు అజ్మీరా నరేష్ కుమార్ , గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను క్యాంపు ఆఫీస్ లో కలవడం జరిగింది . సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మార్కెడ్ అధికారులతో చరవాణిలో మాట్లాడి మాదారం లో మొక్కజొన్న సీ సీ ఐ కేంద్రాన్ని ఏర్పాటుచేయ్యండి అనీ అధికారులకు ఆదేశాలు జరిచేయ్యడం జరిగింది . అదేవిధంగా మాదారం గ్రామ పంచాయతీ పలు సమస్యలను ముఖ్యంగా సుఖాల కుంట రోడ్డు , గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా, కొత్త సీ సీ రోడ్ల నిర్మాణం కై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది . ఈ కార్యక్రమం లో టీ డీ పీ గ్రామ శాఖ అధ్యక్షులు కే. శేషయ్య , వీ. సోమ్లా , షేక్. ఇబ్రహీం , వేములపల్లి వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో భిక్షాటన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. ( లోకల్ గైడ్). అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 9000 కోట్ల స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ నగరంలోని ప్రధాన పురవీధుల్లో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నలగొండ నగర సంయుక్త కార్యదర్శి బత్తుల శివ చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు రావాల్సిన తొమ్మిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని వారన్నారు.స్కాలర్షిప్‌లు ఇవ్వలేని ప్రభుత్వం విద్య గురించి మాట్లాడే అర్హతే లేదు. వేల కోట్ల బకాయిలను నిలిపివేసి విద్యార్థులను అప్పుల బారిన పడేస్తోందని వారన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకాన్ని ఆపేసే కుట్ర పన్నుతున్నదని వారు తెలియజేశారు.అదే కుట్ర జరిగితే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృతమైన ఆందోళనలు చేపడతామని అవసరమైతే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సిద్దు,శివ,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ీ అధ్యక్షుల



ఖమ్మం జిల్లా, వైరా :లోకల్ గైడ్, ఏప్రిల్ 10 : వైరా మున్సిపాలిటీ 19 వ వార్డు లాలాపురం నందు ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేయడమే ప్రభుత్వం లక్ష్యమని ఇప్పటికే నియోజకవర్గంలో మొదటి విడతలో 5000 ఇళ్ళు మంజూరు చేసినమని ఇప్పటికే నిర్మాణ దశ పూర్తి అవుతున్నాయి , రెండో విడతలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని తెలిపినారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చింతనిప్పు సులోచన చలపతి రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు , జిల్లా కాంగ్రెస్ వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ , జిల్లా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం , జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్ , వార్డు అధ్యక్షులు పాసంగులపాటి రవి , సంక్రాంతి నర్సయ్య , చింతనిప్పు ప్రసాద్ , మోదుగు వెంకటి , షేక్ సత్తార్ , తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం: కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్‌కు భూసేకరణ



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 10:శుక్రవారం హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం మీటింగ్ హాల్‌లో టీజీఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్‌కు సంబంధించి భూములు కోల్పోతున్న అక్కన్నపేట మండలం చౌటపల్లి, జనగాం, తోటపల్లి గ్రామాల రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. భూసేకరణ ప్రక్రియకు రైతులు సహకరించాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ మూడు గ్రామాల్లో సుమారు 124 ఎకరాల భూమిని టీజీఐఐసీకి అందజేసి ఇండస్ట్రియల్ పార్క్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.పరిశ్రమల స్థాపనతో ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంత అభివృద్ధి కోసం రైతుల సహకారం అవసరమని అన్నారు.ప్రజా అవసరాల కోసం భూమిని ఇస్తున్న రైతులకు ప్రభుత్వ నియమావళి ప్రకారం న్యాయమైన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూముల అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, సంబంధిత తహసిల్దార్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.......మంత్రి సీతక్క

త్వరలోనే 15 వేల అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

రూ. 11,650కే పారదర్శక విధానంలో స్మార్ట్‌ఫోన్ల కొనుగోలు

సిబ్బంది సంక్షేమం, వేతనాల పెంపుపై త్వరలో సానుకూల నిర్ణయం




భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను డిజిటల్ సాంకేతికతతో అనుసంధానం చేసి, సేవల నాణ్యతను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ ముగింపు ఉత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు ఆమె స్మార్ట్‌ఫోన్‌లను పంపిణీ చేశారు.పారదర్శకతకు పెద్దపీటఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్మార్ట్‌ఫోన్ల కొనుగోలులో ప్రభుత్వం అత్యంత పారదర్శకతను పాటించిందని స్పష్టం చేశారు. ఓపెన్ టెండర్ విధానం ద్వారా ఒక్కో ఫోన్‌ను రూ. 11,650కే సేకరించామని, గతంలో జరిగిన తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రజల సొమ్మును ఆదా చేయడమే మా ప్రాధాన్యత. డిజిటల్ విధానం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా నమోదు చేసే అవకాశం కలుగుతుంది, అని ఆమె వివరించారు.ఉద్యోగాల భర్తీ - సిబ్బంది సంక్షేమంఅంగన్‌వాడీ వ్యవస్థలో ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టులను భర్తీ చేసేందుకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాల పెంపు అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, త్వరలోనే శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. ఇప్పటికే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ. 8 కోట్లు విడుదల చేశామని, జీఓ రాకముందే పదవీ విరమణ చేసిన వారికి కూడా ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా ప్రగతిపై ప్రశంసలుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోషకాహార కార్యక్రమాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో బాల్య వివాహాలు లేని, పోషకాహార లోపం లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి, 'బేటీ బచావో' పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లను అందజేశారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, స్మార్ట్‌ఫోన్లతో అంగన్‌వాడీ సేవలు మరింత వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కేరళ తరహా ఆధునిక కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 1,954 మంది టీచర్లకు ఫోన్లు పంపిణీ చేశామని, అన్ని కేంద్రాల్లో విద్యుదీకరణ పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద, యునాని, హోమియోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10. (లోకల్ గైడ్). ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన మరియు పోషకాహారం, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు.నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని,డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ ,తదితరులు, హాజరయ్యారు.

# ఆర్.సి.పురంలో హెల్మెట్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

-తల గాయాల నివారణకు హెల్మెట్ వినియోగం కీలకం..ట్రాఫిక్ పోలీసులు

-నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

-భవిష్యత్‌లో కఠిన చర్యలు..ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి హెచ్చరిక





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆర్.పు.పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు ప్రజలలో భద్రతా చైతన్యం పెంపొందించేందుకు మంజీరా పైప్‌లైన్ రోడ్ వద్ద శుక్రవారం హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల తల గాయాల తీవ్రత గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రాణనష్టం నుంచి రక్షణ పొందవచ్చని పోలీసులు వివరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మరణాలు తల గాయాల వల్లనే సంభవిస్తున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి వారికి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ఆర్.విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ..హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణనష్టానికి దారితీస్తుందని, హెల్మెట్ వాడకం ద్వారా అనేక ప్రమాదాలలో ప్రాణాలు నిలబెట్టుకోవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని, రాబోయే రోజులలో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.రాములు, ఎస్.ఐ జి. మల్లన్న, ఎస్.ఐ మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని ఆర్.సి.పురం ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.


# సైబర్ క్రైమ్‌పై కఠిన చర్యలు.. వారం రోజుల7 కేసులు, 10 అరెస్టులు

-దేశవ్యాప్తంగా వ్యాపించిన మోసగాళ్ల నెట్‌వర్క్ బట్టబయలు

-పార్ట్‌టైమ్ జాబ్ మోసం కేసులో రు.33.44 లక్షలు దోచుకున్న గ్యాంగ్ అరెస్ట్

బాధితులకు రూ.74 లక్షలకుపైగా రిఫండ్‌లు సాధించిన సైబరాబాద్ పోలీసులు

-సైబర్ క్రైమ్ డిసిపి టీ.సాయి మనోహర్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఏప్రిల్ 1 నుండి 7 వరకు జరిగిన దర్యాప్తులో మొత్తం 7 సైబర్ నేర కేసులను ఛేదించి, వివిధ రాష్ట్రాలకు చెందిన 10 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులశ్రీశీ ట్రేడింగ్ మోసాలు (4), పార్ట్‌టైమ్ జాబ్ మోసం (1), లోన్ మోసం (1), డిజిటల్ అరెస్ట్ మోసం (1) ఉన్నాయి. అదేవిధంగా, 46 కేసులశ్రీశీ కోర్టు ద్వారా 258 రిఫండ్ ఆర్డర్లను పొందుతూ రూ.74,28,744 మొత్తాన్ని బాధితులకు తిరిగి ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారు. ఆన్‌లైన్ జాబ్ పేరుతో వాట్సాప్ ద్వారా సంప్రదించి, మొదట చిన్న మొత్తాలు ఇచ్చి నమ్మకం కలిగించి, తర్వాత నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.33.44 లక్షలు మోసం చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 4 స్త్రబతీబ మంది బ్యాంక్ అకౌంట్‌లను అందించి మోసగాళ్లకు సహకరించిన నిందితులను అరెస్ట్ చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లో వచ్చే పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలి. డబ్బు పెట్టి పని చేయమని చెప్పే కంపెనీలను నమ్మకండి. తెలియని లింకులు క్లిక్ చేయవద్దు, అనుమానాస్పద యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు. తెలియని ఖాతాలకు డబ్బు పంపవద్దు. మోసానికి గురైతే వెంటనే.లో ఫిర్యాదు చేయండి లేదా 1930 కు కాల్ చేయండి

# యువత కోసం క్రీడలపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి

అందుకే ప్రధాని సంసద్ ఖేల్

బిజెపి జిల్లా క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు



నారాయణపేట ఏప్రిల్ 10 ( లోకల్ గైడ్).: గ్రామీణ యువత కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి పెట్టారని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసి వారి సత్తాను ప్రపంచానికి చాటే ఉద్దేశ్యంతోనే ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు.శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలో ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను ఆయన ఘనంగా ప్రారంబించారు. అనంతరం జరిగిన సభలో నాగురావు నామాజీ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దేశ క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు.ప్రధాని ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు.దాంతో గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే దేశవ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం చాటాలని కోరారు.వచ్చే ఏడాది మరింత ఘనంగా పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని అన్నారు.ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యం క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్,బిజెపి నాయకులు గోపాల్రావు,లక్ష్మీనారాయణ,ఎస్సీ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం బి కలెక్టర్ ప్రతీక్ జైన్ యోగ జీవితంలో భాగం కావాలిబి నాగురావు నామాజీ




నారాయణపేట ఏప్రిల్ 10: ( లోకల్ గైడ్).యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవ ర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. శు క్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టి యన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయం తినిపురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయ దం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యంసాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకో వాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు.



పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించ వచ్చని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నా నని ఆయన చెప్పారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతు యోగా జీవితంలో భాగం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్ర మాలు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 10: ( లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా నారాయణ పేట జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగా హన కల్పించేందుకు ఏప్రిల్ 13 నుంచి 18 వరకు “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని అన్ని గ్రామ సభల్లో నిర్వహించా లని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారులకు టెలికా న్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, “ఒక్క నిర్లక్ష్యం ఒక కుటుంబం నాశనం” అనే సందేశంతో ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ గారు తెలిపారు.గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు,అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియ మాల పాటనపై ప్రమాణ స్వీకారం,ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యలుపిల్లల కోసం ప్రత్యేక రోడ్ సేఫ్టీ డే నిర్వహణ నిర్వహించా లన్నారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహనసోషల్ మీడియా ద్వారా యువతలో ప్రచారం చేయాలన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లునిర్వహించాలన్నారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ పై పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.జిల్లాలోన్ రోడ్డు ప్రమాదంలో జరిగితే వెంటనే సమాచారం ఇవ్వడానికి ప్రత్యేక హాట్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని 8889808182 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.చివరి రోజున ఉల్లంఘనదారులకు కౌన్సె లింగ్ నిర్వహించి, శిక్షల కంటే అవగాహన ద్వారా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడతారు.స్కూల్ పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేసి చిన్నారుల భద్రతను బలోపేతం చేయాలన్నారు.హెల్మెట్ ఒక అలవాటు కాదు అది ప్రాణ రక్షణ కవచం అని,సీట్‌బెల్ట్ ఒక నియమం కాదు అది కుటుంబానికి ఇచ్చే హామీ అన్నారు.ప్రతి యువకుడు బాధ్యతగా డ్రైవింగ్ చేస్తేనే సమాజం మారుతుందని, ప్రతి గ్రామం సురక్షితంగా మారితేనే జిల్లా సురక్షితం అవుతుందని ఎస్పీ పిలుపునిచ్చారు.స్పీడ్ తగ్గించు జీవితం కాపాడు జాగ్రత్తగా వాహనం నడపు సురక్షితంగా చేరుకో,ట్రాఫిక్ నియమాలు పాటించండిడ మీరు, మీ కుటుంబం సురక్షితంగా ఇంటికి చేరండి అన్న స్లోగన్లా తెలిపారు.ఈ అరయవ్ అలైన్ కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మాగనూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ల పంపిణీ



నారాయణపేట ఏప్రిల్ 10: ( లోకల్ గైడ్).మాగనూరు మండలం కోల్పూర్ గ్రామంలో శుక్రవారం మంత్రి శ్రీహరి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లను లబ్ధిదారులకు అధికార పార్టీ నాయకులు అధికారులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దు రాములు, పంచా యతీ సెక్రటరీ భాస్కర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరామరెడ్డి, ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతుల. రాము గ్రామ వార్డు సభ్యులు 23 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన వారిలో ఉన్నారు. సర్పంచ్ ముద్ర రాములు మాట్లాడుతూ మంత్రి వాకిటి.శ్రీహరి మా ఊరి మీద ఎంతో ప్రేమతో మాకు అడిగిన ఇల్లు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే మండలంలోని భైరం పల్లిలో మంత్రి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అయ్యప్ప మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎంపీడీఓ శ్రీనివాస్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు పంచాయితీ కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

### -ముఖ్య అతిథిగా అమితాబ్ కాంత్..35 మందికి పట్టాల ప్రదానం

### -ప్రతిభావంతులకు బంగారు పతకాల ప్రదానం



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీలో కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) 4వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమం అకడమిక్ ప్రొసెషన్‌తో ప్రారంభమై గౌరవప్రద వాతావరణంలో కొనసాగింది. ఈ వేడుకకు నీతి ఆయోగ్ పూర్వ సీఈవో, జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ఆవిష్కరణలు, సమగ్రత, ప్రజా విధానాలపై దృష్టి సారించాలని పట్టభద్రులకు సూచించారు. తయారీ రంగం అభివృద్ధి, వ్యాపార సౌలభ్యం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, డిజిటల్ మౌలిక వసతుల ప్రాముఖ్యతను వివరించారు. భారతదేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో యువత భాగస్వామ్యం అవసరమన్నారు. మొత్తం 35 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయగా, మెరిట్ ఆధారంగా పతకాలు అందజేశారు. అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి బంగారు పతకం, సిమ్రాన్ కౌర్ కు డీన్ గోల్డ్ మెడల్, యనమంద్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ అధ్యక్షత వహించగా, సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్డి గుణశేఖరన్, ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా డిగ్రీ రికార్డులు సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ ప్రసంగించగా, డాక్టర్ వసుధా కద్దు వందన సమర్పణ చేశారు. డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ పాల్గొన్నారు. పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగాలలో అడుగుపెట్టనున్న విద్యార్థులకు ఈ స్నాతకోత్సవం కీలక మైలురాయిగా నిలిచింది.

## ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం -భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 10 :కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ హిరలాల్ ముందస్తు ఆలోచనతో, భానుడి ప్రతాపనికి పంచాయతీ ప్రజలు నీటి సమస్య తలెత్త కుండా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని , గ్రామ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు . పాలకవర్గం , పంచాయితీ కార్మికుల సహకారం తో గ్రామం లో ముమ్మారంగా హ్యాండ్ బోర్ రిపేర్ , పైప్ లైన్ మరమ్మతుల పనులు చేయంచడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ హిరలాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి , ఇటీవంటి సమస్యలు ఉన్నప్పుడు గ్రామ పంచాయితీ మల్టిపర్పస్ కార్మికుల సహకారం మర్చిపోలేదని తెలిపినాడు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గాంధీ , మల్టిపర్పస్ కార్మికులు నంద , హేంచంద్ , రాందాస్ , రమేష్ , మెకానిక్ వెంకట్రాం ప్రజలు లక్ష్మణ్ , జేత్రం , ప్రేమ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత వాహనం స్వాధీనం : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట ఏప్రిల్ 10లోకల్ గైడ్, : నారాయణపేట పట్టణంలోని యాద్గిర్ రోడ్డు, బైరం కొండ గ్రామ సమీపంలో టాస్క్ ఫోర్స్ నారాయణపేట పోలీసులు సంయుక్తంగా శుక్రవారం తెల్లవారు జామున వాహనాల తనిఖీలు నిర్వహించి 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్పట్టుబడిన వాహనం టి ఎస్ 06 యు డి 0828 అశోక్ లే లాండ్ వాహనం స్వాదీనం చేసుకుని అందులో నుండి మొత్తం 50 బియ్యం సంచు లు, సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.బియ్యం, వాహన యజమాని దామరగిద్ద మండలం నర్సాపూర్ వెంకటేష్,అని తెలిపారు.డి.టి కాలప్ప పంచనామ అనంతరం వెంక టేష్ పై నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




నారాయణపేట ఏప్రిల్ 10: ( లోకల్ గైడ్).వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా “కౌలు రైతు ధ్రువీకరణ పత్రం” ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ఎ అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాద్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబంధిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఐకెపి 82, పిఎసిఎస్ 65, మెప్మా 5, ఎఫ్ పి ఓ ఏడు, ఎఎంసి ఒకటి మొత్తం 160 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 1800425000333 /1967 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆరు చెక్ పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఎస్.పి.లింగయ్య, డి.ఆర్.డి.ఏ.మొగ్గప్ప, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, సైదులు, డి.సి.ఓ. ప్రసాద్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య దార్ల నెమలికన్నులకు పురస్కారం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు 2023లో రచించిన ఆత్మకథ ‘నెమలికన్నులు’ గ్రంథానికి శరత్ సాహితీ కళాస్రవంతి (కరీంనగర్) సబ్బని నాగమ్మ -మల్లేశం సాహితీ పురస్కారం -2025 ప్రకటించారు. ఈనెల మూడవ వారంలో జరిగే సంస్థ వార్షికోత్సవం, కరీంనగర్ లో జరిగే సభలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుకు పదివేల నూటపదహారు రూపాయల నగదు, జ్ఞాపికలతో సత్కరిస్తారని ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్ర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నెమలికన్నులు తన ఆత్మకథలు మొదటి భాగమనీ, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ ఆత్మకథ రాశానని ఆచార్య దార్ల చెప్పారు. సుమారు ఇరవైఐదు సంవత్సరాల బోధనానుభవంతో పాటు, సుమారు 24 గ్రంథాలను రచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గుర్రం జాషువా జాతీయ పురస్కారాలు వంటివి ఆయన గతంలో అందుకున్నారు. ఆయన రచనలు వివిధ విశ్వవిద్యాలయాలలో రిఫరెన్స్ పుస్తకాలుగా పాఠ్యాంశాలుగా ఉన్నాయి. ఈ పురస్కారం రావడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## హిందూ సమ్మేళనం






నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (లోకల్ గైడ్):లోకేశ్వరశీ మండల కేంద్రంలో లోకేశ్వరం ఉప మండలం కల్లూరు ఖండంలోని హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనేశ్వరి పీఠం గన్నవరంకి చెందిన పూజ్య శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ గారు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ సందేశంలో హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి విలువలు, మరియు సమాజంలో ఐక్యత అవసరాన్ని వివరించారు.

## బోరు,ప్రహారీ నిర్మాణానికి భూమి పూజ



నారాయణపేట ఏప్రిల్ 10:లోకల్ గైడ్, మాగనూరు మండలం నేర్గం దొడ్డి గ్రామంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ విధుల నుంచి స్కూల్ కాంపౌండ్ వాల్ కు భూమి పూజ, తాగునీటి కోసం బోర్ డ్రిల్ పూజ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ వెంకటేష్నిర్వహించారు.చేయడం అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,ఎంపీడీఓ శ్రీనివాస్,ఉపసర్పంచ్ కాజా, గ్రామ వార్డు సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పంచాయతీ సెక్రెటరీ నర్సింలు స్కూల్ టీచర్స్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంసద్ ఖేల్ ఉత్సవాలను ప్రారంబించిన కొండయ్య



నారాయణపేట ఏప్రిల్ 10:లోకల్ గైడ్, ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజ కవర్గ కేంద్రంలో క్రీడా పోటీల ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్య శుక్రవారంగణంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో ఈ యొక్క క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను వెలికితీ యాలని ఉద్దేశంతోనే ఈ యొక్క క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొనాలనిపిలుపునిచ్చారువిద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజ కవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయిలో నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్ , బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవర్ ఇంటి నరసింహారెడ్డి , కల్లూ రు నాగప్ప ,కురువ హను మంతు , కావలి వెంకటేష్ , మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పికె నరసింహ ,కౌన్సిలర్ టపా కృష్ణ ,మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , జయానంద రెడ్డి , నల్లెనరసప్ప , నారా యణ ,,పట్టణ ప్రధాన కార్య దర్శులు నరేందర్ టప్ప అశోక్ ,అశోక్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ నరసింహ , బీజే వైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్ ,పట్టణ నాయకులు విద్యాసాగర్ , రాజశేఖర్ ,ఆంజనేయులు , మహదేవ్ , రాకేష్ , శ్రీధర్ , బ్యాటరీ రాజు, చందాపూర్ రాము , కొండయ్య , నాగరాజు , ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. (లోకల్ గైడ్)జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ సెంటర్ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, ఫుడ్ స్టోరేజ్ గోడౌన్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాల భవనాలు, ఆర్&బి భవనాలు తదితర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని భవనాల్లో తాగునీటి సౌకర్యంకల్పించడంపై దృష్టి పెట్టాలని, హాస్టళ్లు, పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్‌లు, త్రాగునీటి సదుపాయాలు, ఆర్ఓ ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు.చిన్న మరమ్మత్తులు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.స్కూల్ టాయిలెట్స్ ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పిల్లలకు రక్షణ ఉండేలా ప్రహరీగోడ నిర్మించాలని, అంగన్వాడి పాఠశాలల పనులు క్వాలిటీ గా ఉండాలని, ప్రభుత్వ భవనాల నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగు నీరు సమృద్ధిగా అందించాలని, బోర్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే బాగు చేయించుకోవాలని, నీటి సరఫరా లో లీకేజీ లేకుండా రిపేర్ చేయించాలిని,నీటి సరఫరా లో ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు



.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తైతేనే ప్రజలకు పూర్తిస్థాయి ప్రయోజనం అందుతుందని, అందుకు అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సి ఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీ రాజ్ యస్ ఈ రామచంద్రారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న లి"ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ"లిలో భాగంగా, హోమియోపతి & ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ణవీ&ూ) అధ్యక్షత వహించగా, =ఖూ. ఎ. గిరి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి అధికారులు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి కూడా. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ణవీ&ూ మాట్లాడుతూ, ఆయుష్ వైద్య విధానాల్లో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని వైద్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవనశైలి వ్యాధులు (చీజణం) నివారణలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం ఆయుష్ విభాగం యోగా ఇన్‌స్ట్రక్టర్ ఆధ్వర్యంలో 45 నిమిషాలపాటు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సూక్ష్మ వ్యాయామాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం వంటి యోగా ఆసనాలు, అనులోమ-విలోమ, భ్రామరీ ప్రాణాయామాలు మరియు ధ్యానం చేయించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయాలని, తమ పరిధిలో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలం లో యాసంగిపంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేయాలి



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10దాదాపు 6556 ఎకరాల మొక్క జొన్న పంట సాగు, మరియు 1600 ఎకరాల జొన్న పంట సాగు ఉన్నందున పంట చేతికొచ్చినందున రైతులు దళారులకు అమ్మి క్వింటల్ కూ 1000 నష్టపోకుండా వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆడుకోవాలని ఈరోజు ూూ గారికి మరియు ్రూజూ జజూూ గారికి రైతుల తరపున ఖూఖఎం మాజీ చైర్మన్ కపిల్ రెడ్డి,దీ=ూ అధ్యక్షులు నర్సింలు గారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మంగారెడ్డి గారు సర్పంచ్ లు చంద్రారెడ్డి, తాజోద్దీన్, రంజిత్ రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై 'చలో ఇందిరా పార్క్' పిలుపు

-విద్యా హక్కు సాధనకై ఏప్రిల్ 26న భారీ ధర్నా

-ఆర్ టిఈ చట్టం అమలు, ఫీజుల నియంత్రణకు తల్లిదండ్రుల ఉద్యమం

-"అక్షరం అమ్మకానికి కాదు" అంటూ సామూహిక పోరాటానికి పిలుపు

-విద్యా వ్యాపారం కాదు..అది ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు

-టి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రైవేట్ పాఠశాలలలో పెరుగుతున్న ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు తల్లిదండ్రులు, విద్యా హక్కు కోసం పోరాట సంఘాలు కలిసి ఏప్రిల్ 26న ఇందిరా పార్క్‌లో "చలో ఇందిరా పార్క్" పేరుతో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. నేటి పరిస్థితులలో విద్యను వ్యాపారంగా మార్చి, ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ భారం భరించలేక పిల్లల విద్యను మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయ ని తెలిపారు. విద్య ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అని, అది ఎట్టి పరిస్థితులలోను వ్యాపారంగా మారకూడదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, ఫీజుల నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు."ప్రైవేట్ పాఠశాలల అడ్డగోలు ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి". "రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్ టిఈ) చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి". పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలి". "అక్షరం అమ్మకానికి కాదు... పోరాడి మన హక్కును సాధించుకుందాం!" అనే నినాదంతో తల్లిదండ్రులందరూ పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. తేదీ: ఏప్రిల్ 26, వేదిక: ఇందిరా పార్క్, హైదరాబాద్, సమయం: ఉదయం 10:00 గంటలకు, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9951581614.

## పఠాన్ చేరు లో నూతన గవర్నమెంట్ హాస్పిటల్‌లో రంజాన్ ఇఫ్తార్ కార్యక్రమంపై వివాదం

-హాస్పిటల్‌లో మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడం తగదని బీజేపీ నేతల ఆక్షేపణ

-కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గోదావరి అంజి రెడ్డి హెచ్చరిక



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చెర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన గవర్నమెంట్ హాస్పిటల్‌లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి, బైండ్ల కుమార్ తదితర నాయకులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బందిని ప్రశ్నించగా స్పష్టత లేని సమాధానాలు ఇవ్వడం గమనార్హమని వారు పేర్కొన్నారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఇలాంటి మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడం సముచితం కాదని వారు అభిప్రాయపడ్డారు. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులను మతపరమైన కార్యక్రమాలకు వేదికగా మార్చడం తగదని విమర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు, నర్సులు సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతామని గోదావరి అంజి రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు ప్రసాద్, శివ కుమార్, బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.ఎంపీడీవో శ్రీధర్ రాజుకు వినతి పత్రం అందజేత. టిడిపి నాయకుడు నారపోగుప్రసాద్ బాబు



తల్లాడ :లోకల్ గైడ్ :మండలంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శుక్రవారం ఎంపీడీవో శ్రీధర్ రాజుకు వినతిపత్రం అందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇల్లు లేక ఎంతోమంది నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని, వారిని గుర్తించి పారదర్శకంగా ఇళ్లను ఎంపిక చేయాలని విన్నవించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా సర్వే చేయాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఏప్రిల్ నెలలో ఇచ్చేందుకు నిబంధనలు పెట్టారని, ఆ నిబంధనల మేరకు అర్హులైన వారికి ఇల్లు కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నారపోగు ప్రసాద్, రేగళ్ల శ్రీనివాసరావు, కాంపాటి రవి, ఇశ్రాయేలు ఉన్నారు.

## బహుజన జేఏసీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కు ఘన సన్మానం



ఖమ్మం ఏప్రిల్ 10:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా బహుజన జెఏసి కన్వీనర్ దాసరి శ్రీను, కో కన్వీనర్ బద్రు నాయక్ ఆధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి ఘన సన్మానం బహుజన జేఏసీ నాయకులు దాసరి శ్రీను, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బద్రు నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయ్ వారి సేవలకు గుర్తింపుగా బహుజన జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ "విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు" అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బద్రు నాయక్ మాట్లాడుతూ సమాజ సేవ పట్ల అంకితభావం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు."గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమాల్లో బహుజన జేఏసీ నాయకులు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయ్, కలకోటి స్పందన, సరోజినీ, నాగమణి, సుభద్ర, లక్ష్మీ, రేణుక, నల్ల నాగమణి, యాకయ్య, అఖిల్, భూక్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు భార్యకు 5 లక్షల ఆర్థిక సహాయం



నారాయణపేట ఏప్రిల్ 10::లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా విద్యుత్ కార్యలయం లో శుక్రవారం జిల్లా అధికారుల చేతుల మీదుగా విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు భార్యకు 5 లక్షల చెక్కును అందజేశారు. దన్వాడ మండలం మందిపల్లి గ్రామానికి చెందిన రైతు కావాలి కృష్ణయ్య విద్యుత్ షాక్ తో 2022 సంవత్సరంలో మృతి చెందారు. ఈ విషయాన్ని ఈ ఆర్ సి లో చైర్మన్ దృష్టి కి తీసుకోపోవడం జరిగింది . భారతీయ కిసాన్ సంఘం నాయకులు తెలిపిన సందర్భంగా రైతు భార్య వసంత కు 5లక్షల తక్షణ సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో ఏ ఈ మొగులప్ప,బి కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప ,జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్ , అవసలోని పల్లి రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, దివ్యంగులకు స్కూటీలు పంపిణీ

-ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక..పోషణ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యం

-ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో సేవలు మెరుగుపరచాలని పిలుపు








శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం, పోషణ అభియాన్ లో భాగంగా మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 80 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, 4 గురు మంది దివ్యంగులకు స్కూటీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీసీ కవిత, మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, రఘునాథ్ రెడ్డి లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..అంగన్వాడీ టీచర్లు మెరుగైన సేవలు అందించేందుకు మొబైల్ ఫోన్లు ఉపయోగపడతాయని, సమాచారం మార్పిడికి, రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు ఇవి సహాయకారిగా ఉంటాయని తెలిపారు. పోషణ లోపం లేకుండా ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచిత యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం సమయానికి అందించాలని సూచించారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని, అంగన్వాడీ సిబ్బందికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి, గంగాధర్, ప్రసాద్, అక్బర్ ఖాన్, నరేందర్ బల్లా, సూపర్‌వైజర్లు కోమలి, మాధురి, జ్యోతి, నాగమణి, సువర్ణ, శ్రీలత, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చు - రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడి ని జాయించవచ్చునని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ, రహదారులు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.నేటి యాంత్రిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడితో ప్రతి ఒక్కరూ అనారోగ్యాలకు గురవుతున్నారని, ఈ సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగ వల్ల ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్ , హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ డాక్టర్ పూనం డిపిఓ అక్రమ్ మరియు అధికారులు సిబ్బంది విద్యార్థులు

## పోటు రంగారావుపై అక్రమ 'ఉపా' కేసును ఎత్తివేయాలి

......సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ కుట్రపూరితంగా నమోదు చేసిన 'ఉపా' కేసును తక్షణమే ఎత్తివేయాలని ఆ పార్టీ అశ్వారావుపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అశ్వారావుపేటలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రజా గొంతుకను నొక్కే ప్రయత్నంఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. గత 50 ఏళ్లుగా పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా, బహిరంగంగా ప్రజా ఉద్యమాలు నడుపుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ పరిధిలో ఉంటూ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రశ్నించడం నేరం ఎలా అవుతుంది?" అని వారు నిలదీశారు.విచారణ నోటీసులపై ఆగ్రహంఉపా చట్టం కింద కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ఈ నెల 22వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేయడంపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్రవేసి, ఉక్కుపాదంతో అణచివేయాలని చూడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.ప్రజాస్వామ్యవాదులకు పిలుపుకేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డు పెట్టుకుని సాగిస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే పోటు రంగారావుపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డులో రూ. 2.81 కోట్లతో కొత్త 33/11సబ్‌స్టేషన్ మంజూరు



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ: సిరిసిల్ల పట్టణ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించే లక్ష్యంతో, సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డు వద్ద కొత్తగా 33/11ఖ౮ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ అనుమతులు మంజూరు చేసిందని రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బేతి బిక్షపతి తెలిపారు . ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మొత్తం రూ. 2,81,48,000/- (రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు) నిధులు కేటాయించారు. ఈ కేంద్రంలో 1×5.0 వీూూ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఈ సబ్‌స్టేషన్ నుండి 4 కొత్త 11ఖ౮ ఫీడర్లను (ఫీడర్-1, 2, 3 మరియు 4) నిర్మించనున్నారు. సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో రోజురోజుకూ విద్యుత్ డిమాండ్ , లోడ్ విపరీతంగా పెరుగుతోంది. క్షేత్రస్థాయి అధికారుల నివేదికల ఆధారంగా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ .ఈ తెలిపారు. ఈ కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా సిరిసిల్ల మండలంలోని వేలాది మంది వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.

## 26వ తేదీ నుంచి స్వీయ గణన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాష్ట్ర జనాభా గణన కార్యాలయము


జేడీ సుబ్బరాజుతో కలిసి జన గణన 2027 పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:ఈ నెల 26వ తేదీ నుంచి స్వీయ గణన ప్రక్రియ మొదలు కానున్నదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జన గణన 2027లో భాగంగా మొదటి దశ ఇండ్ల గణనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర జనాభా గణన కార్యాలయము జేడీ సుబ్బరాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు, ఆర్డీవోలు, ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో శుక్రవారం ప్రిన్సిపల్ గణన అధికారి, జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన (ావశ్రీట జుఅబవఎతీఝఅశీఅ) జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. సర్పంచులు, కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనాభా గణన మొదటి దశకు సంబంధించి శిక్షణ తరగతులు ఈ నెల 20 వ తేదీ నుంచి నిర్వహించనున్నారని వెల్లడించారు. సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్ బ్లాక్ క్రియేషన్, కార్వింగ్ ఈ నెల 11వ తేదీ లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన జిల్లాలో ఇప్పటికే ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లుగా నియమించిన వారికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, సరైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమావేశంలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు గౌరవ వేతనం కింద నెలకు 3000 రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి

-వార్డు మెంబర్లు ఆధ్వర్యంలో ఎంపీడీవోకి వినతిపత్రం



ఖమ్మం జిల్లా, కామేపల్లి : లోకల్ గైడ్: ఏప్రిల్ 10 : కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో గెలిచినటువంటి వార్డు సభ్యులకు గౌరవ వేతనం నెలకు 3 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని పింజరమడుగు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు బాదావత్ శ్రీనుతో పాటు మండల పరిధిలోని వార్డు మెంబర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వార్డు మెంబర్లు అందరూ కలిసి స్థానిక ఎంపీడీవో రవీందర్ కి అందజేశారు స్పందిస్తూ తమ న్యాయమైన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లే సమస్య పరిష్కారం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విందాం నాగభుషణం , బాదావతుశ్రీను మాట్లాడుతూ కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో 59 శివారు గ్రామాలలో గెలుపొందిన వార్డు సభ్యుల 116 మంది ఉన్నారు వారికి గత నెల రోజుల నుండి మండల కేంద్రమైన కామేపల్లి లో శిక్షణ తరగతులు నిర్వహిస్తూ ఉన్నారు , వారు పూర్తిస్థాయిలో హాజరు కాలేకపోతున్నారు. కారణాలు గెలుపొందిన వార్డు సభ్యులు వ్యవసాయ కూలీ కుటుంబాలు కావడం వల్ల మండల కేంద్రానికి రోజువారీగా రావాలన్న వాళ్ళ ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున వాళ్లు ఈ శిక్షణా తరగతులకు రాలేకపోతున్నారు . ప్రభుత్వం జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో రోజువారిగా టీఏడీఏలు గా 500 రూపాయల ప్రతిరోజు ఇవ్వాలి అని వార్డు సభ్యులకు ప్రతి నెల గౌరవ వేతనం 3000 రూపాయలు ఇవ్వాలి వార్డు సభ్యులు గ్రామస్థాయిలో జరిగే గ్రామ పంచాయతీ సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసే సభలను జయప్రదం చేసే దాంట్లో గ్రామంలో అభివృద్ధి జరిగే విషయంలో వార్డు సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తా ఉంటారు , అలాగే వార్డు సభ్యులకు ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈకార్యక్రమంలో మండల పరిధిలోని వార్డు మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూర్ . పంక్షన్ హాలో విద్య ర్థు ల కు అవగాహన సదస్సు.



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10:వేసవి కాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మైనర్లు వాహనాలు నడపడ వద్దని త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని గౌరవనీయులు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం గౌరవ బిక్కనూర్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.ఆంజనేయులు సార్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం: 8712686094 రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని తగు జాగ్రతలు తీసుకువాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ శేషరావు,రాజం.ప్రభాకర్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జి సబ్- ఇన్స్పెక్టర్ శ్రీ.నరేష్,రాజ.ప్రవీణ్,రాజ.రామాంజనేయులు కామారెడ్డి షి టీమ్,రాజ.భూమయ్య వివిధ పాఠశాలల 10వ తర్గతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 18 మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేని ముగ్గురికి జరిమాణ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 10:సిద్ధిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ సీఐ కె. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఇటీవల పట్టణ పరిసర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేయగా, 18 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.వారిని బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. అనంతరం వారిని ఏప్రిల్ 10న సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు గారి ముందు హాజరుపరచగా, విచారణ అనంతరం మొత్తం రూ.1,83,500 జరిమానా విధించారు.అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ముగ్గురికి రూ.15,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా ఇతర వాహనదారులకు కూడా ప్రాణాపాయం కలుగుతుందని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కోర్టు ద్వారా భారీ జరిమానాలు విధించబడతాయని, సాధారణంగా రూ.10,000 వరకు జరిమానా పడే అవకాశం ఉందని చెప్పారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే ఒక్కొక్కరికి రూ.5,000 జరిమానా విధిస్తామని తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా సంక్షేమంలో భాగంగా నిరుపేదల కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి చంద్రయ్య సూచించారు.శుక్రవారం జిల్లాలోని భీమిని మండలం రాంపూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులలో ఉపాధి కూలీల సంఖ్య పెంపొందించాలని,ప్రతి కుటుంబం100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు.కూలీలతో మాట్లాడుతు అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి గ్యాస్,విద్యుత్ రాయితీ,రేషన్ కార్డులు,పెన్షన్లు అందించనున్నట్లు తెలిపారు.గ్రామంలోని రోడ్డులో అవసరమైన చోట 2కల్వర్టుల నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిదంగా మల్లిడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల ఎత్తు,బరువులను పరిశీలించి,విద్యార్థులకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని,గ్రామంలోని బాలింతలు,గర్భిణీలకు పౌష్టికాహార భోజనం,పాలు అందించాలని తెలిపారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.భీమిని గ్రామపంచాయతీ సందర్శించి గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రాంపూర్,ఇతర గ్రామాలకు సంబంధించి కొంతమంది భూ సమస్యలపై చేసిన ఫిర్యాదులు,రికార్డులు పరిశీలించి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి గంగామోహన్,మండల పంచాయతీ అధికారి మహేష్,హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్,ఎపిఓ సత్యప్రసాద్,ఈసీ రాజేంద్రప్రసాద్,మల్లిడి సర్పంచ్ కర్ణ మమత,బిట్టూరుపల్లి సర్పంచ్ పి దశరథ్, భీమిని గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్,టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ్,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## చర్చలకు పిలిచి.... ఇచ్చిన హామీలను నేరవేర్చాలి మూడు రోజులైన ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం

ఒకే సంస్థ.. ఒకే రూల్ ఉండాలన్నదే మా డిమాండ్

ఆర్టిజన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మెన్ తూళ్ల నాగరాజు




పెద్దపల్లి, ఏప్రిల్ 10:(లోకల్ గైడ్)ఆర్టిజన్ కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలకు పిలిచి, ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ఆర్టిజన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మెన్ తూళ్ల నాగరాజు అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించే ప్రసక్తే లేదని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాక ముందు అప్పటి శాసనసభపక్ష నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో మాది ప్రజాప్రభుత్వం, అధికారంలోని రాగానే ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. రెండేళ్లు గడుస్తున్నా విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమకు ఏపీఎస్ఈబీ రూల్స్‌ను అమలు చేయాలని, విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, 2016 నుంచి మిగిలిపోయిన కార్మికులను, ఆన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఒకే సంస్థలో పనిచేసే వారందరికి ఒకే రూల్స్ వర్తింపజేసేవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ కో కన్వీనర్ ఈ ప్రసాద్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఎస్‌డీ కలీమోద్దిన్, ఎన్ సతీష్‌రావు, ఎస్ రవి, ఎస్ నర్సింగం సింగమల్ల తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పర్యటన....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)నేడు బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కానున్నారు.ఉదయం10గంటలకు నియోజకవర్గంలోని వేమనపల్లి మండలంలో సూరారం గ్రామపంచాయితీలో నూతన గ్రామపంచాయితీ భవన ప్రారంభోత్సవం, 10:30గంటలకు వేమనపల్లి మండలంలోని నాగారం గ్రామపంచాయితీలో నూతన గ్రామపంచాయితీ భవన ప్రారంభోత్సవం ,కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ,మధ్యహ్నాం12గంటలకు బెల్లంపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ జూనియర్ కాలేజ్ తరగతి గదులు ల్యాబ్ ప్రారంభోత్సవం,సాయంత్రం 4.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ బెల్లంపల్లి మండలంలోని కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ,అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని అంగన్ వాడి టీచర్లకు సెల్ ఫోన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు.

## దళరుల చేతిలో నష్టపోతున్న రైతన్నలు -కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం

-హామీ ఇచ్చి అమలు చేయని అధికారులు

-సీ పీ ఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 10 : మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి, మిర్చి పంట దెబ్బ తినడం వల్ల అత్యధికంగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీల చేతిలో ధర నష్టపోతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా కోపరేటివ్ సొసైటీ, స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత నెల 25 తేదీన సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రాధాన్యతను తాసిల్దార్ కు మెమోరండం సమర్పించినట్లు తెలిపారు. సోమవారం మండల ప్రజావాణి గ్రీవెన్స్ లో సైతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అర్జీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కేంద్రా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తక్షణం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు

## ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్)భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో, గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు, అన్ని పార్లమెంట్లలో సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం పాలమూరు పార్లమెంట్ పరిధిలో, మన ఎంపీ డీకే అరుణమ్మా ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలో 1400 టీమ్స్, షాద్ నగర్ నియోజకవర్గంలో 160టీమ్స్ అత్యధికంగా పాల్గొన్నారు. ఇది క్రీడా ప్రోత్సాహానికి పెద్ద ఉదాహరణ అని కోఆర్డినేటర్ వంశీ కృష్ణ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో, పార్లమెంట్ పరిధిలో, 1400 టీమ్స్, షాద్ నగర్‌లో 140 టీమ్స్ అద్భుతంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా, అందే బాబయ్య మాట్లాడుతూ.."క్రీడా స్ఫూర్తిని యువతలో పెంచాలని సదుద్దేశంతో ప్రధాని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యువత చాలా మంది ఈ మధ్యకాలంలో క్రీడలకు దూరంగా ఉన్న సందర్భంలో, ఈ ఆన్‌లైన్ గేమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్కు దూరంగా ఉండి, అదే విధంగా సోషల్ మీడియాలో చెడుకి దూరంగా ఉండి, మంచిని పెంపొందే విధంగా ఉండాలి. అదే విధంగా, గెలుపోటములో సమానంగా కృషి చేసే శక్తి కేవలం క్రీడాకారులకే ఉంటంది, కాబట్టి రెగ్యులర్‌గా క్రీడలు ఆడడం వల్ల మానసికంగా, శారీరకంగా, అన్నివిధాలుగా క్రీడలు మనిషి యొక్క నిత్యజీవితంలో ఎంత దోహదపడతాయో అన్నారు."ఈ సందర్భంగా, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... యువత మత్తు, మద్య, గంజా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. క్రమేపీ గ్రామాల్లో కూడా గంజా వాడకం యువతలో పెరిగిందని ఈ సందర్భంలో వారు గుర్తుచేశారు. మానసిక ఉల్లాసానికి, అదే విధంగా స్నేహభావాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో సహాయపడుతాయని, డీకే అరుణమ్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గొప్ప క్రీడా పోటీలను



విజయం సాధించాలని, గెలుపొందినవారికి గవర్నర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం కార్యక్రమం ఉంటుందని, అందరూ క్రీడా స్ఫూర్తితో ఈ కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ వంశీ కృష్ణ సీనియర్ నాయకులు దేపల్లి అశోక్ గౌడ్,అమడాపురం నరసింహా,ఈసునాథి శ్రీనివాస్,మండల అధ్యక్షురాలు రొల్లా రాధికా,ప్యాటా అశోక్, ఎలుగనమోనిఅభిషేక్, సొప్పరి నరసింహ,కోఆర్డినేటర్లు మహేశ్, నరేంద్ర రెడ్డియుగేందర్,శివాజీ,పవన్ కుమార్ రెడ్డి, ప్రవీణా,అంజయ్య,రాము ,రాకేష నర్సింహ,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి,రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత శంకరన్నదే




( లోకల్ గైడ్ షాద్ నగర్) ఎల్లుండి వస్తా రేషన్ బియ్యం ఇస్తా మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి, రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి దక్కింది. రెండు రోజుల క్రితం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి రేషన్ కార్డ్ కోసం ఎమ్మెల్యేను కోరింది. స్పందించిన ఎమ్మెల్యే ఒక్కరోజులోనే మహిళకు రేషన్ కార్డు మంజూరు చేయటంతో పాటు రేషన్ బియ్యాన్ని సైతం పంపిణీ చేశారు. రేషన్ కార్డు ఇప్పిస్తానని మహిళకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం



రేషన్ కార్డు ఇప్పించారు. రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా కొత్తూరు పట్టణానికి ఎద్దుల లీలావతి గారికి కూడా హామీఇచ్చిన రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచి జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్, సీనియర్ నాయకులు చిల్కామర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,రాములు గౌడ్,యువ నాయకులు శివకుమార్ గౌడ్, పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్, విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం... రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత గొప్పది

నందిమేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



ధర్మారం, ఏప్రిల్-10:(లోకల్ గైడ్)పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షల తో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి రిబ్బన్ కత్తిరించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని ,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.నంది మేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు, నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు.సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత ,నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని, నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి అన్నారు.నందిమేడారం పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత కీర్తిశేషులు మురళీధర్ రావుకు వారి కుటుంబ సభ్యులకు, భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులకు, ఇంజనీర్లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ



ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, సరిపడా మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాజీ పడబోమని ,నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, సర్పంచ్ వీర్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్. శ్రీధర్,ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కును బిఆర్ఎస్ కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ &మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని కోడిచర్ల తండా గ్రామానికి చెందిన జరుపుల కుమార్ నాయక్ మంజూరైన సీఎమ్ఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్ &కొత్తూరు మండల బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బిచ్య నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్ నాయక్, సూర్య నాయక్, నర్ష నాయక్, గోవింద్ నాయక్, ఇట్య నాయక్, తావు నాయక్, దాస్య నాయక్, లచ్చు నాయక్,మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, మోహన్ నాయక్,కుమార్ నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

## క్యూబాకు అండగా ఉంటాం : రష్యా ఉప విదేశాంగ మంత్రి



హవానా : అమెరికా దురాక్రమణ బెదిరింపుల నేపథ్యంలో రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ తాజాగా క్యూబాలో పర్యటించారు. గురువారం హవానా కన్వెన్షన్ సెంటర్‌లో సెర్గీతో క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలను మరింత బలపరుచుకునే విషయాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇప్పటికే ఉన్న సంబంధాలను మరింత పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు సుముఖత వ్యక్తం చేసినట్లు క్యూబా విదేశాంగమంత్రిత్వశాఖ టెలిగ్రామ్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. క్యూబాను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో మాస్కో అందిస్తున్న సంఘీభావ ప్రయత్నాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌కు డియాజ్ కానెల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ పర్యటన సందర్భంగా 'మేము మీకు అండగా ఉంటాము' అని ర్యాబ్కోవ్ కానెల్‌కి నొక్కి చెప్పారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య రాజకీయ, వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలపై ఇరు ప్రతినిధి బృందాలు దృష్టి సారించాయి. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు క్యూబాలోని పారిశ్రామిక సదుపాయాలను నిర్వహించేందుకు రష్యన్ కంపెనీలకు అధికారం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 1న సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన 23వ రష్యా- క్యూబా అంతర్ ప్రభుత్వ కమిషన్‌లో ఈ నిర్ణయం ఖరారు చేయబడింది. ఈ కమిషన్‌లో క్యూబా ఉత్పాదక సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఉమ్మడి ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ చొరవ వ్యాపార సహకారానికి కొత్త అవకాశాల్ని కలిస్తూ, పెట్టుబడుల గమ్యస్థానంగా క్యూబా ఆకర్షణను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు రష్యా పరిశ్రమ, వాణిజ్య శాఖ ఉపమంత్రి రోమన్ చెకుషెవ్ అన్నారు.

## ఉత్తర ప్రదేశ్ ఎస్ఐఆర్ జాబితా తుది జాబితాలో 84 లక్షల ఓటర్లు చేరిక





లక్నో : ఉత్తరప్రదేశ్ ఎస్ఐఆర్ తుది జాబితాను శుక్రవారం ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్నోలో లోక్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రిన్వా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ముసాయిదా జాబితా కంటే.. తుది జాబితాలో 84 లక్షల మందికిపైగా ఓటర్లు చేరారని, మొత్తం ఓటర్ల సంఖ్య 13.39 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అక్టోబర్ 7 -- 2025 నుంచి ఏప్రిల్ 10 -- 2026 వరకు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ 75 జిల్లాల్లో 403 అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాలను కవర్ చేసిందని ఆయన పేర్కొన్నారు. జనవరి 6 -- 2026న ఎస్ఐఆర్ యుసాయిదా జాబితాను రిన్వా విడుదల చేశారు. ఆ జాబితాలో 12,55,56,025 మంది ఓటర్లున్నారు. ఇందులో 6.88 కోట్ల మంది పురుషులు, 5.67 కోట్ల మంది మహిళలు, 4,199 ట్రాన్స్‌జెండర్ ఓటర్లున్నారు. 18 -- 19 వయసు గల ఓటర్లు 3,33,981 మంది ఉన్నారు. ప్రతి వెయ్యి మంది పురుషులకు 824 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక నేడు విడుదల చేసిన తుది జాబితాలో ఓటర్ల సంఖ్య 13,39,84,792 మంది ఉన్నారు. పురుషుల ఓటర్లు 7,30,71,071 (54 శాతం), మహిళా ఓటర్లు 6,09,09,525 (45.46 శాతం), ట్రాన్స్ జెండర్ ఓటర్లు 4,206 (0.01 శాతం కన్నా తక్కువ) ఉన్నారు. ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో 18-19 వయసు గలవారు 17,63,360కి పెరిగారు. సుమారు 1.32 శాతం పెరిగింది. లింగ నిష్పత్తి కూడా మెరుగుపడింది. ప్రతి వెయ్యిమంది పురుషులకు 834 మంది మహిళా ఓటర్లున్నారు. మొత్తంగా ముసాయిదా జాబితాకు, తుది జాబితాకు 84, 28,767 మంది ఓటర్లు పెరిగారు. పెరిగిన వారిలో పురుషులు 42,27,902, మహిళలు 42,00,778 మహిళలు, 87 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు పెరిగారు. ఇక మొత్తంగా 18 -- 19 వయసు గల వారు 14,239,379 మందికి పెరగగా, లింగ నిష్పత్తి 824 నుంచి 834కి పది పాయింట్ల మేర పెరిగింది. ఓటర్లు ప్రత్యేకించి కొన్ని జిల్లాలో పెరిగారని ఎన్నికల అధికారి వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో 3,29,421, లక్నో 2,85,961, బరేలీ 2,57,000, ఘజియాబాద్ 2,43,666, జౌన్‌పూర్‌లో 2,37,590 మంది ఓటర్లు పెరిగారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికావడానికి ఎన్నికల అధికారులు, రాజకీయపార్టీలు, ఓటర్లను సమన్వయం చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని సిఇఓ రిన్వా తెలిపారు. ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో 75 మంది జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లు (డిఇఓ), 403 ఇఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు), 12,758 అసిస్టెంట్ ఇఆర్ఓలు, 18,026 బిఎల్ఓ సూపర్‌వైజర్లు, 1,77,516 బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ), 5,82,877 మంది బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా



ఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ 'జడ్జెస్ (ఇన్‌క్వైరీ) యాక్ట్, 1968' ప్రకారం ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే.

## నితీష్‌కుమార్ రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం




పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభా నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా, ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

# 'గింజ' నుంచి మరింత గుంజేలా..

**బియ్యంలోఇనుము, జింక్‌శోషణను రెట్టింపు చేసిన ఐఆర్ఆర్ఐశాస్త్రవేత్తల తాజాపరిశోధన**

**పంట గింజ పోసుకునే దశలోఓ రసాయనం పిచికారీతోసమస్యకు చెక్**

**ఇది మొక్కజొన్నతదితర పంటల్లోనూ సమర్థంగా పనిచేస్తుందన్న శాస్త్రవేత్తలు**




స్పెషల్ డెస్క్ : వరి, గోధుమ వంటి ధాన్యాలను ముఖ్య ఆహారంగా తీసుకునే వారిలో ఇనుము, జింక్ వంటి సూక్ష్మపోషకాల లోపాలు కనిపిస్తున్నాయి. తగినన్ని కేలరీల ఆహారం తీసుకుంటున్నా, సూక్ష్మ పోషక లోపంతో బాధపడటాన్నే 'హిడెన్ హంగర్'అంటున్నారు. కేవలం జింక్ సరిపడా అందక ఏటా ప్రపంచవ్యాప్తంగా 8 లక్షల మంది చనిపోతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. బియ్యం, గోధుమల్లో ఉన్న ఇనుము, జింక్‌లను సైతం శోషించుకోగలుగుతున్నది చాలా తక్కువే. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఆర్ఆర్ఐ) శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధనలు చేసి, ఎట్టకేలకు అధిగమించే ఉపాయాన్ని కనుగొన్నారు.

### ఫైటిక్ ఆమ్లమే అడ్డంకి

బియ్యంలోని ఫైటిక్ ఆమ్లం అనే పోషక నిరోధక పదార్థమే ఇనుము, జింక్ వంటి సూక్ష్మపోషకాల జీవ లభ్యత (బయో ఎవైలబిలిటీ)ని తగ్గిస్తోందని గుర్తించారు. అన్నంలో సహజంగా ఉండే ఇనుము, జింక్‌లను మనకు వంటబట్టకుండా ఫైటిక్ ఆమ్లం అడ్డుపడుతోంది. దాన్యాల్లో ఫైటిక్ ఆమ్లంను తగ్గించడానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు సంప్రదాయ బ్రీడింగ్, జన్యు ఇంజనీరింగ్ పద్ధతుల్లో సరికొత్త వంగడాల అభివృద్ధిపై పరిశోధనలు చేస్తున్నారు. వరి గింజలో ఉండే ఫాస్పరస్‌తో ఫైటిక్ ఆమ్లం ముడిపడి ఉంటుంది. దీంతో ఈ పంట రకాల పెరుగుదల, మొలక శాతం, బరువు తగ్గిపోవటం వంటి సమస్యలు వచ్చాయి.

### జింక్,ఐరన్‌ల రెట్టింపుశోషణ

ఫిలిప్పీన్స్‌లోని ఐఆర్ఆర్ఐ శాస్త్రవేత్తలు ధాన్యంలో ఫైటిక్ ఆమ్లంను విజయవంతంగా తగ్గించగలిగారు. డాక్టర్ రోవెల్ టియోజోన్ జూనియర్, డాక్టర్ నెసె శ్రీనివాసులు తదితరుల బృందం ఈ విజయం సాధించింది. ఫైటిక్ ఆమ్లం ఉత్పత్తికి మూలమైన ఐఎన్ఓ1 అనే ఎంజైమ్‌ను గుర్తించారు. దాన్ని నియంత్రించే రసాయనాన్ని గింజ పోసుకునే దశలో వరి పంటపై పిచికారీ చేయడం ద్వారా గింజల్లో పోగుపడే ఫైటిక్ ఆమ్లం పాళ్లను తగ్గించే ఉపాయాన్ని కనిపెట్టారు. దీంతో బియ్యంలో 32%, గోధుమల్లో 47% మేరకు ఫైటిక్ ఆమ్లం తగ్గింది. దీంతో సూక్ష్మపోషకాల జీవ లభ్యతతోపాటు శోషణ స్థాయి పెరిగింది. ఈ బియ్యం తిన్నవారు జింక్, ఐరన్‌లను గతంలో కన్నా రెట్టింపు స్థాయిలో వంటబట్టించుకోగలిగారని ఐఆర్ఆర్ఐ తాజాగా ప్రకటించింది.

### అనేక పంటలకు ఉపయోగం

జన్యుమారి?పడి తదితర టెక్నాలజీలతో వ్యయప్రయాసల కోర్చి ఇనుము, జింక్ అధికంగా ఉండే కొత్త ధాన్యపు పంటల వంగడాలను రూపొందించటం కన్నా.. ఇప్పటికే ఉన్న వంగడాలను సాగు చేసుకుంటూ గింజ పోసుకునే దశలో ఒక రసాయనాన్ని పిచికారీ చేస్తే సరిపోతుందని ఐఆర్ఆర్ఐ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ టెక్నిక్ వరి, గోధుమతోపాటు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, బార్లీ వంటి ఇతర పంటల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు వివరించారు.

# ఇద్దరూ ఇద్దరే




దేశ చరిత్రలో పాదయాత్రలకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. స్వాతంత్రోద్యమ కాలంలో లక్ష్య సాధన కోసం యాత్రలు చేసేవారు. ఆ తర్వాత అవి ప్రజల కోసం, సమస్యల పరిష్కారం కోసం రాజకీయ మలుపు తీసుకున్నాయి. 2003లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన పాదయాత్ర, 2017లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విభజిత ఆంధ్రప్రదేశ్‌లో చేసిన పాదయాత్ర.. ఈ రెండూ ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. మహానేత, జననేత చేపట్టిన యాత్రలు ప్రజల జీవితాల్లో.. రాష్ట్ర అభివృద్ధిలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయి. వాటి ఫలితంగా వచ్చిన ఐదు ప్రధాన మార్పులను ఓసారి పరిశీలిద్దాం.

విద్యా రంగం

వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో.. పేద పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రారంభమైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కోసం సుమారు రూ.4,000--5,000 కోట్లు ఖర్చు చేశారు. పేద పిల్లలకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడంలో ఇది కీలక పాత్ర పోషించింది. అనేక మంది డాక్టర్లు, ఇంజినీర్లు, కలెక్టర్లు అయ్యేలా మార్గం సుగమం చేశారు.

వైఎస్ జగన్ హయాంలో.. నాడు--నేడు కార్యక్రమం ద్వారా సర్కారీ బడులను ఆధునికీకరించారు. అమ్మఒడి, జగనన్న వసతి తదితర పథకాల ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించి.. డ్రాపవుట్లను తగ్గించి పేద పిల్లల చదువును కొనసాగించేలా చేశారు. ఒక్క అమ్మ ఒడి పథకం కోసం సుమారు రూ. 35,000 కోట్లకు పైనే నిధులు ఖర్చు చేశారు. ఈ పాలనలోనే ఇంగ్లీష్ మీడియంతో పాటు అంతర్జాతీయ సిలబస్(×దీ)తో విద్యాభోదన ప్రయత్నాలు మొదలయ్యాయి. తద్వారా ప్రపంచంతో పోటీ పడే స్థాయికి పేద విద్యార్థులను తీర్చిదిద్దాలని వైఎస్ జగన్ సంకల్పించారు.

ఆరోగ్య రంగం

వైఎస్సార్ హయాంలో.. ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారు. రాష్ట్ర ఆరోగ్యరంగంలో విప్లవాత్మక మార్పు ఇది. ఒక అంచనా ప్రకారం.. 2007--2009 మధ్య కాలంలోనే వైఎస్ ప్రభుత్వం రూ.3,500--4,000 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేసింది.

వైఎస్ జగన్ హయాంలో.. ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లు ఏర్పాటు చేశారు. ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందేలా చేశారు. ఇందుకుగానూ సుమారు రూ.10 వేల కోట్లకు పైనే ఖర్చు చేశారు.

రైతన్న రాజ్యంలో..

వైఎస్సార్ హయాంలో.. ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయాన్ని బలోపేతం చేశారు. రైతన్నకు రారాజును చేశారు. ఉచిత విద్యుత్ పథకంతో పా జలయజ్ఞం సాగునీటి ప్రాజెక్టులపై సుమారు రూ. 60,000 కోట్లు పైగా ఖర్చు చేశారు.

వైఎస్ జగన్ హయాంలో.. రైతు సంక్షేమం కోసం అదనంగా.. రైతు భరోసా కేంద్రాలు(=దీఖ సెంటర్లు) ఏర్పాటు చేసి, విత్తనాలు, ఎరువులు, మార్కెట్ సమాచారం అందించారు. ఇందుకుగానూ.. సుమారు రూ.4 వేల కోట్ల దాకా ఖర్చు చేశారు. మునుపెన్నడూ లేని రీతిలో పంట బీమా, తక్షణ నష్టపరిహారం అందజేశారు. ఇక.. రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.7,500 కోట్ల చొప్పున ఆర్థిక సహాయం రూపంలో రైతులకు అందజేశారు.

ఇరిగేషన్

వైఎస్సార్ హయాంలో.. అనేక సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశారు. పోలవరం లాంటి మెగా ప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు. జలయజ్ఞం ద్వారా 8.2 మిలియన్ ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం దిశగా కృషి చేశారు.

వైఎస్ జగన్ హయాంలో.. నీటి వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా చేయడానికి చర్యలు తీసుకున్నారు. పోలవరం పనులను కొనసాగిస్తూ, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారు. పోలవరం పనులు కొనసాగిస్తూ, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.15,000 నుంచి 20,000 కోట్ల దాకా కేటాయించారు.

పారిశ్రామిక రంగం

వైఎస్సార్ హయాంలో.. పారిశ్రామిక వృద్ధికి పునాది వేసి, పెట్టుబడులను ఆకర్షించారు. పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు వేల కోట్లు ఖర్చు చేశారు. దానికి తగ్గ ప్రతిఫలం నేటికి కళ్ల ముందు కనిపిస్తోంది.

వైఎస్ జగన్ హయాంలో.. పారిశ్రామిక అభివృద్ధి కోసం వేల కోట్లు కేటాయించారు. భారీ ఎత్తున పెట్టుబడుల్ని, కంపెనీలను రాబట్టగలిగారు. YSR Jagananna Mega Industrial Hub వంటి ప్రాజెక్టులు ప్రారంభించి.. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేశారు.

వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఈ ఇద్దరూ పాదయాత్రలు ప్రజలతో నేరుగా మమేకమై, వాళ్ల కష్టాలను దగ్గరగా చూశారు. ఆ పాదయాత్రల తర్వాతే ఇద్దరూ అధికారంలోకి వచ్చారు. తమ పాలనలో అన్నివర్గాల సమస్యలకు చక్కటి పరిష్కారం చూపగలిగారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, ఇరిగేషన్, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో రాష్ట్ర రూపురేఖలను మార్చేశారు. జగన్ చెప్పినట్లు.. ఆయా రంగాల్లో వైఎస్సార్ వేసిన ముద్రను ఎవరూ చెరిపేయలేరేమో. కానీ, తండ్రి బాటలో పయనించి తన సంక్షేమ పాలనతో ఆ మార్క్‌ను వైఎస్ జగన్ అందుకోగలిగారనే చెప్పొచ్చు.

# 'కాల్పుల విరమణ' గందరగోళం పాపం పాక్‌దే!

**కాల్పుల విరమణ ఇరాన్ ప్రతిపాదనల్లో లెబనాన్ పేరును తొలగించి అమెరికాకు పంపిన పాకిస్తాన్**

**ఆ తర్వాత పేరు చేర్చి ప్రకటన చేసిన షెహబాజ్ షరీఫ్**

**భిన్న వైఖరిపై వెల్లువెత్తుతున్న విమర్శలు**



మధ్యవర్తి అంటే పెద్దమనిషి తరహాలో పెద్దరికంతో, హుందాగా వ్యవహరించాలి. కానీ దశాబ్దాలుగా ఉగ్రమూకలను చంకనెత్తుకు తిరుగుతూ తమ దేశంలో ఉగ్రవాదమే లేదని బొంకే పాకిస్తాన్ అంతర్జాతీయ వేదికలపైనా అదే ధోరణిని ప్రదర్శించి మరోసారి నవ్వులపాలైంది. ఇందుకు పశ్చిమాసియాలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య తెరమీదకొచ్చిన కాల్పుల విరమణ ప్రతిపాదనల ఘటనే సాక్ష్యంగా నిలిచింది. తమ భూభాగంతోపాట లెబనాన్ మీదా దాడులను ఆపేయాలని ఇరాన్ స్పష్టంగా పది ప్రతిపాదనలను పంపితే వాటిలోంచి 'లెబనాన్'అనే పేరును తొలగించి అమెరికా, ఇజ్రాయెల్‌లకు పాకిస్తాన్ ప్రతిపాదనలను చేరవేసిందనేది ఇప్పుడు విన్పిస్తున్న ప్రధాన ఆరోపణ. పాక్ మధ్యవర్తిత్వంలో తమకు అందిన ప్రతిపాదనల్లో 'లెబనాన్'అనే పదం ఎక్కడా లేదనేది అమెరికా, ఇజ్రాయెల్ వాదన. దీంతో పాకిస్తాన్ చేసిన అసమర్థ, అసంబద్ధ మధ్యవర్తిత్వం కారణంగా తమపై దాడులభారం తప్పట్లేదని ఇప్పుడు లెబనాన్ పాక్‌పై ఆగ్రహంగా ఉంది. పాక్ మాత్రం దీంతో తమకెలాంటి సంబంధంలేదని చేతులు దులిపేసుకునేలా మాట్లాడటం గమనార్హం. "లెబనాన్‌తో కలుపుకుని ప్రతిచోటా, ఎక్కడా దాడులు జరపబోమని ఇరాన్, అమెరికా, మిత్రదేశాల మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదన అమల్లోకి వచ్చింది"అని తొలుత ప్రధాని షెహబాజ్ షరీఫ్ 'ఎక్స్'లో ఒక ట్వీట్‌చేశారు. ట్వీట్‌చేసిన కొద్దిసేపటికే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకరదాడులు చేయడంతో కాల్పులవిరమణ ఒప్పందంలో లెబనాన్ పేరు ఉందా? లేదా? అనే గందరగోళం తలెత్తింది. ఇందుకు పాకిస్తానే కారణమని లెబనాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇరాన్ పంపిన ప్రతిపాదనలకు పాకిస్తాన్ ఏకపక్షంగా సవరణలుచేసి అమెరికాకు పంపిందని ఆరోపించింది. ఇరాన్ సైతం ఇదే వాదనలు చేసింది. తాము పంపిన వాటిని మార్చేసి అమెరికాకు పంపడంతోపాటు, అమెరికా పంపిన ప్రతిపాదనలనూ కాస్తంత అటూఇటూ మార్చేసి తమకు అందజేసిందని ఇరాన్ ఆరోపిస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సైతం పాకిస్తాన్ రెండు నాల్కల ధోరణిని పరోక్షంగా ప్రస్తావించారు. "సీజ్‌ఫైర్‌లో లెబనాన్ ఉందని ఇరాన్‌ను మధ్యవర్తిత్వ దేశాలు నమ్మించి ఉండవచ్చు. ఇందులో ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది. లెబనాన్‌పై దాడి చేయబోమనే ప్రతిపాదనలకు మేం సమ్మతి తెలపలేదు"అని అన్నారు.

### ట్వీట్ సైతం అమెరికా నుంచే..

షెహబాజ్ షరీఫ్ 'ఎక్స్'ఖాతాలో ప్రత్యక్షమై ట్వీట్ సైతం సొంతంగా టైప్ చేసింది కాదు అని, అమెరికా అధ్యక్షభవనం నుంచి వచ్చిన సందేశాన్నే ఉన్నది ఉన్నట్లుగా షరీఫ్ తన 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేశారని తెలుస్తోంది. ఈ మేరకు న్యూయార్క్ టైమ్స్ ఒక కథనం ప్రచురించింది. సందేశం మీద తొలుత డ్రాఫ్ట్ అనే పదం కన్పించి తర్వాత అది కన్పించకుండా పోయింది. షరీఫ్ 'ఎక్స్'లో పోస్ట్‌చేయబోయే వాక్యాలను తొలుత శ్వేతసౌధం ధ్రువీకరించిందని, వైట్‌హౌస్ అనుమతితోనే షరీఫ్ ఆ సందేశాన్ని పోస్ట్‌చేశారని న్యూయార్క్‌టైమ్స్ పేర్కొంది. దీనిపై పాకిస్తాన్ నుంచి ఎలాంటి ఖండన రాకపోవడంతో ఇదే వాస్తవమనే వాదనకు బలం చేకూరింది. ఒక పక్షం వాదనలు, డిమాండ్లను అత్యంత పారదర్శకంగా మరో పక్షానికి అందించడంలో పాకిస్తాన్ విఫలమైందని, అందుకే లెబనాన్ విషయంలో సందిగ్ధత చోటుచేసుకుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
జనరల్ న్యూస్
శనివారం -11-ఏప్రిల్-2026

## ఈ నెల 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్" కార్యక్రమాం అమలు చేయాలి

వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్10(లోకల్ గైడ్ న్యూస్):శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లతో కలసి అదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, ఆర్ & బి, రవాణా తదితర శాఖల అధికారులతోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు సన్నాహాక సమావేశం నిర్వహించారు.

## యూపీఎస్సీ ద్వారా నిర్వహించే పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 12న యూపీఎస్సీ - ఎన్డీఏ, నావల్ అకాడమీ ఎగ్జామినేషన్ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్,హనుమకొండ,యూపీఎస్సీ నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), నావల్ అకాడమీ మరియు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ (సీడీఎస్) పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.ఈనెల 12న నిర్వహించనున్న పరీక్షల సందర్భంగా కేంద్రాల వద్ద భద్రత, నిరంతర విద్యుత్, వైద్య సదుపాయాలు, ప్రశ్నాపత్రాల రవాణా తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు.జిల్లాలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు, పింగిలి ప్రభుత్వ బాలికల కళాశాలలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా, మొత్తం 963 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ పరీక్ష మొదటి పేపర్ ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అదేవిధంగా కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ ఎగ్జామినేషన్1లో మొదటి పేపర్ ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు, మూడో పేపర్ సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, బీసీ సంక్షేమ అధికారి నరసింహమూర్తి, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్, పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, పోస్టల్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్థానంలో భర్తే అధికారాలు!

**- అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపణలు.- సర్పంచ్ కాకుండా భర్త పనులు నిర్వర్తించడం సరైనదేనా?.- గ్రామ పాలనలో పారదర్శకతకు భంగం.**

**- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం. - మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు**



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోనిమంబాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వ్యవహారాల నిర్వహణపై ప్రతిపక్ష వార్డు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ స్థానంలో ఆమె భర్తే అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు పలువురు మాట్లాడుతూ... గ్రామంలో జరుగుతున్న సమావేశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల్లో సర్పంచ్ పాత్ర కనబడడం లేదని, అందుకు బదులుగా ఆమె భర్త శ్రీనివాస్ ముందుండి వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా కనీస ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని విమర్శించారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి సర్పంచ్ అయితే...ఆమె బాధ్యతలను పూర్తిగా ఆమె భర్త శ్రీనివాస్ నిర్వర్తించడం ఏంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి చెట్ట విరుద్ధమని ఆక్షేపించారు. అనంతరంగ్రామస్థులు పలువురు మాట్లాడుతూ... శ్రీనివాస్ వ్యవహరిస్తున్న తీరుపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు సర్పంచ్ భర్త చురుకుగా వ్యవహరిస్తున్నారని చెప్పగా, మరికొందరు ఇది ప్రజాస్వామ్య నిబంధనలకు విరుద్ధమని వివరించారు.స్థానిక సంస్థల నిబంధనల ప్రకారం, ఎన్నికైన సర్పంచ్‌నే అధికారిక నిర్ణయాలు తీసుకోవాలి. అయితే మంబాపూర్‌లో గ్రామంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉండడం గమనార్హం అని విస్మయం వ్యక్తం చేశారు.ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం కోసం స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీనివాస్ ప్రవర్తన మార్చుకోకుంటే భవిష్యత్తులో దాని ప్రభావం వేరేలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ప్రకాశం, నారాయణ, శ్రావణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యానికి విఘాతం? - కౌన్సిలర్లను పక్కన పెట్టడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు"



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ మున్సిపాలిటీలో అధికార పార్టీ ప్రజాస్వామ్య విధానాలు పాటించడంలేదని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పనులు ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టే విధంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ప్రభుత్వం అందించిన "రంజాన్ తోఫా" పంపిణీ సమయంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కేవలం అధికార పార్టీ నాయకుల ద్వారా మాత్రమే పంపిణీ నిర్వహించారని ఆరోపించారు. ఈ విషయంపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.అలాగే, తాండూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత లేదని అనుమానాలు వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన ఓడిపోయిన కార్యకర్తల ద్వారా వెరిఫికేషన్ నిర్వహించి ఇళ్లను కేటాయిస్తున్నారనే పుకార్లు వినిపిస్తున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారూ. మున్సిపాలిటీలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ఎన్నికైన కౌన్సిలర్లను పక్కన పెట్టి, అధికార పార్టీ నాయకులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఇది ప్రోటోకాల్‌కు విరుద్ధమని, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని అవమానపరిచే చర్యగా అభివర్ణించారు.ప్రజలు గెలిపించిన ప్రతినిధులను పక్కన పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం కార్యక్రమాలు నిర్వహించడం రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తుందని కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు.కాగా రంజాన్ తోఫా పంపిణీపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత తీసుకురావాలని, అలాగే మున్సిపాలిటీలో జరిగే ప్రతి కార్యక్రమంలో ఎన్నికైన కౌన్సిలర్లకు తగిన ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్‌ను కోరారు. అంతే కాకుండా ప్రభుత్వ పథకాల అమలులో సంబంధిత వార్డు కౌన్సిలర్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమైన ఆధారాలను సమర్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్షాద్ ,జావేద్, సురేష్, యోగానంద, నాయకులు రుద్ర పటేల్, సంతోష్ గౌడ్, ఆజాజ్, అనంత్ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనజీవి రామయ్య చిత్ర ప్రదర్శన మరియు చిత్ర బృందానికి ఫారెస్ట్ వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం



ఖమ్మం :లోకల్ గైడ్ :9 ఏప్రిల్ 2026 ఉదయం 10 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మంలో నిర్వహించిన లఘుచిత్ర ప్రదర్శన మరియు సన్మాన సత్కారాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో వాస్విక్ ఫౌండేషన్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ ఫౌండర్ నిడిగొండ నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ కోటి మొక్కలకు పైగా నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య గారి స్ఫూర్తి భావితరాలకు తెలిసే విధంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఏ విధంగా అయితే వనజీవి రామయ్య చిత్రానికి తెలంగాణ ఫిల్మ్ ఫేర్ గద్దర్ అవార్డు వచ్చిందో అదేవిధంగా వనజీవి రామయ్య అవార్డు పేరుతో సంఘంలో ఉన్న ప్రకృతిప్రేమికులు, వన సంరక్షకులు, సంఘసేవకులను గుర్తించి ఘనంగా సన్మానించాలని తద్వారా వనజీవి రామయ్య వారి సేవలకు నిజమైన గుర్తింపు వస్తుందని



అధికారులు కోరారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి సర్కిల్ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (సీసీఫ్ ) డాక్టర్ డి. భీమా నాయక్, ఐఎఫ్ఎస్సి సభాధ్యక్షులు జిల్లా అటవీ శాఖాధికారి (డిఎఫ్ , శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్సి , గౌరవ అతిథి మున్సిపల్ మేయర్ శ్రీమతి నీరజ,విశిష్ట అతిథి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పొంగులేటి క్యాంపు ఇంచార్జ్ శ్రీ టి. దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పద్మశ్రీ వనజీవి రామయ్య సతీమణి వనజీవి జానమ్మ కి 1,00,000/- రూపాయల నిడివి గల నగదును చెక్ రూపంలో వాస్విక్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, మరియు వనజీవి రామయ్య చిత్ర నిర్మాత నిడిగొండ నరేష్ ప్రజాపతి అందజేశారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు మరియు నంది అవార్డు గ్రహీత వేముగంటి, నిర్మాతలు నిడిగొండ నరేష్ ప్రజాపతి మరియు లింగంపల్లి చంద్రశేఖర్, ప్రముఖ నటుడు బ్రహ్మాజీ (వనజీవి రామయ్య పాత్రధారి), నటి నాగరాణి (జానమ్మ పాత్రధారి), సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ మరియు ఛాయాగ్రాహకుడు తోట వి. రమణ పాల్గొని, వారికి శాలువాలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగల రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం లో భాగంగా సభకి వచ్చిన గౌరవ అతిథులను ఆహ్వానించి వారిని సభకి పరిచయం చేసి శాలువాలతో సన్మాన సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి (శాలివాహన) కులాల ఐక్యవేదిక, ఖమ్మం జిల్లా తరపున డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ వనజీవి రామయ్య చేసినటువంటి విత్తనాలు సేకరణ, వెదజల్లుట, మొక్కలు నాటుట మరియు వాటి సంరక్షణ బాధ్యతలను నేటి పిల్లలు, విద్యార్థిని విద్యార్థులు అలవర్చుకోవలెను అని తద్వారా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు మరియు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చిల్డ్రన్ స్పెషలిస్ట్ మరియు సంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్,అన్నం శ్రీనివాసరావు, బహుజన సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కుక్కల సంరక్షరాలు మేకల పద్మ, తెలంగాణ జన సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, బహుజన నాయకులు మల్లెల రామనాథశ్రీ, బిసి రాజ్యాధికార పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వీరనారాయణ, మణుగూరు ఉపేందర్ పాల్గొని వనజీవి రామయ్య గారి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్దామని ప్రేక్షక పాత్ర వహించిన ప్రేక్షకులు, విద్యార్థిని మరియు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బహుజన కులాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కత్తి నెహ్రూ గౌడ్ మాట్లాడుతూ వనజీవి దరిపల్లి రామయ్య శాలివాహన రాజులని బహుజనులు ముందు తరాలకు వారి ఆశయాలను తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు మల్లెల రామనాథశ్రీ మాట్లాడుతూ పద్మశ్రీ వనజీవి రామయ్య భావితరాలకు చక్కని దిశా నిర్దేశం చేసి మొక్కల పెంపకం ద్వారా పచ్చని చెట్లతో హరితవనాన్ని తద్వారా ప్రాణవాయువును పెంపొందించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగల రాధాకృష్ణ, పి కార్యదర్శి దునుకు వేలాద్రి, కుమ్మరి (శాలివాహన) కులాల ఐక్యవేదిక, ఖమ్మం జిల్లా తరపున శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దరిపల్లి కిరణ్, శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుదురుపాక నరసయ్య, కే ఎస్ పీ గ్రూప్ యువసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట్ నారాయణ, మహిళా అధ్యక్షురాలు కొలిచలం గీత, మొల్లమాంబ కుమ్మరి సంఘం గౌరవ సలహాదారులు సిలివేరు జనార్దన్, కుమ్మరి శాలివాహన ఐక్యవేదిక నాయకులు గుమ్మిడిదల సుబ్బారావు, కొల్లూరి పరశు రామ్,శనగారపు సత్యనారాయణ, కుదారి సూరిబాబు, విలాసగరపు భద్రయ్య, కొలిపాక నాగమణి, ఓరుగంటి శేషగిరి, మొగిలిచర్ల వెంకటేష్, కొలిచలం చిరంజీవి, చందు, రాచర్ల రాజు, మల్లెల లక్ష్మీపతి, గుమిడెల్లి సైదారావు, సర్వయ్య, పొరళ్ళ కృష్ణ, అశోక్, గోపయ్య జక్కేపల్లి, దరిపల్లి ఇంజనీరింగ్ కళాశాల కిరణ్, వాణి ఐటిఐ స్వాతి, నలంద స్కూల్ సూరిబాబు మరియు వివిధ స్కూల్ విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.ఇట్లు కుమ్మరి (శాలివాహన) సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా

## పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదు....

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన సంక్షేమ పథకాలు అమలు

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు




నేలకొండపల్లి :లోకల్ గైడ్ :వైద్యం, విద్యలో పేదలకు ప్రభుత్వ పూర్తి భరోసా27 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులునేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగుఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌళిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.నాచేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 23 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రభుత్వం గత 2 సంవత్సరాలు 3 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నాచేపల్లి గ్రామంలో 2 కోట్ల 69 లక్షలతో సంక్షేమ పనులు చేపట్టామని చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్లు




వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థిక సహాయం జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష.



లోకల్ గైడ్/బంట్వారం మండలంలోని మోడల్ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష ఈ నెల 19 (ఆదివారం)న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె. బ్యూలా తెలిపారు.6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 10వ తేదీ నుండి అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు నాగిరెడ్డిపేట, గోపాల్పేటలోని తెలంగాణ మోడల్ పాఠశాలల్లో హాల్ టికెట్ చూపించి పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్షలో 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయని, సమాధానాలను ఆవీ= షీట్లపై గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, బాల్ పెన్నులు, నీటి సీసా మినహా ఇతర వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.

## అక్రమ ఇసుక నిల్వలపై పోలీసుల మెరుపు దాడి.



- 50 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం.

- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.

లోకల్ గైడ్ /తాండూర్: అక్రమ ఇసుక నిల్వలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్‌మండల పరిధిలోని మదనంతపూర్ తాండ, కొండాపూర్ గ్రామ శివారుల్లో అక్రమంగా ఇసుక నిలువ చేశారన్న నమ్మదగిన సమాచారం మేరకు,తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, సుమారు 50 ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను తదుపరి చర్యల నిమిత్తం రెవిన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా నిల్వ చేసినా, లేదా తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఎస్సై ప్రశాంత్ వర్ధన్,హెడ్ కాన్స్టేబుల్ రఫీ, కొండాపూర్ వీఆర్ఏ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అకాల మరణం బాధాకరం.

**- రాష్ట్ర ఉత్తమ అవార్డు పొందిన ఘనత ఆయన సొంతం.**

**- ఇందూర్ ప్రభుత్వ పాఠశాలలో హృదయ విదారక ఘటన.**



లోకల్ గైడ్/ తాండూర్: విద్యారంగంలో తనదైన ముద్ర వేసిన మహోన్నత గురువు, డైనమిక్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు డి. శ్రీనివాస్ అకాల మరణం విద్యా ప్రపంచానికి తీరని లోటు అని తోటి ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్ గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఈ మేరకు, తోటి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ...రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన శ్రీనివాస్ తన విభిన్న బోధన పద్ధతులతో విద్యార్థులలో జ్ఞానాసక్తిని పెంపొందించారు. ఆయన అమలు చేసిన విప్లవాత్మక కార్యక్రమాలు దేశ విదేశాల విద్యావేత్తలను సైతం ఆలోచింపజేశాయి.తన పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, వివిధ వనరులను సమీకరించి నిధులు సమకూర్చడంలో ఆయన చూపిన కృషి ఆదర్శప్రాయంగా నిలిచింది. విద్యకు విలువను చాటి చెప్పడంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి.అంతేకాకుండా, బికేవివివి స్థాపన ద్వారా బాలకార్మికుల నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసిన సమాజ సేవకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. సమాజంలో విద్య ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేశారు.ఆయన మరణంతో విద్యా రంగం ఒక గొప్ప మార్గదర్శకుడిని కోల్పోయింది. గురువును కోల్పోయిన బాధను మాటల్లో వ్యక్తం చేయలేని స్థితిలో విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలి:

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని,



భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పూడికతీత పనులను మే 15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మవారిపేటతో పాటు ఇతర ప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు జీవితంలో యోగ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది

వికారాబాద్ జిల్లా జడ్ పి సి ఇ ఓ సుధీర్



లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా కేంద్రం లో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా అంతర్జాతీయ హోమియోపతీ డే సందర్భంగా ఆయుష్ వారి అధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా యోగా సాధనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరము కల్లెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ హోమియోపతీ డే రోజు శ్యామియోల్ హనిమ్యాన్ జన్మ దినం ఉనందున అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి , మిషన్ భగిరథ రవి కుమార్ , బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి , అయుష్ ఇంచార్జి అధికారి డాక్టర్ సునీత,డి పి ఏం వంశి ,ట్రైనర్స్ సంధ్య , రాజేష్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌పై సమీక్ష సమావేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన అంశాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ముఖ్య వివరాలను సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మెప్మా పీడీ జోనా, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమ కళతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో మానవ అక్రమ రవాణా నెట్వర్క్‌పై కఠిన చర్య

-అంతర్రాష్ట్ర వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్ అమలు

-యువత, కుటుంబాల భద్రత కోసం కఠిన నిర్ణయం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మానవ అక్రమ రవాణా మరియు వ్యభిచార కార్య కలాపాలను అరికట్టేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. మాధాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార ముఠాను నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర నేరస్థుడు చెల్లూరి చంటి అలియాస్ చిన్నుపై పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) యాక్ట్ అమలు చేసి చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న చెల్లూరి చంటి, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవాడు. సుమారు 7 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సినిమా షూటింగ్ సెట్లలో సహాయకుడి గా పని చేశాడు. అనంతరం తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వ్యభిచార ముఠాను ప్రారంభించాడు. ఫ్లాట్లు అద్దెకు తీసుకుని, ఇతర రాష్ట్రాల మహిళలు, యువతులను సినిమా అవకాశాల పేరుతో మోసం చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి, వారి ఆర్థిక పరిస్థితిని దుర్వినియోగం చేసుకొని బలవంతంగా వ్యభిచారంలో నెట్టాడు. 2023 నుంచి 2025 వరకు మొత్తం 6 కేసులలో పాల్గొని, క్రమబద్ధంగా ఈ నేరాలను కొనసాగించాడు. అతని చర్యలు సమాజంలో అసాంతృప్తి, కుటుంబాలలో ఆందోళన, ప్రజారోగ్య సమస్యలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో అతని నేర ప్రవర్తనను నియంత్రించేందుకు భవిష్యత్తులో ఇలాంటి నేరాలను అడ్డుకోవడానికి పీడీ యాక్ట్ కింద నిర్బంధించారు.నిందితుడి వివరాలు ఇలా ఉన్నాయి, చెల్లూరి చంటి అలియాస్ చిన్నుతండ్రి: లేట్ చెల్లూరి దెముడువయస్సు: 32 సంవత్సరాలువృత్తి: వ్యభిచార నిర్వాహకుడుచిరునామా: ఇంద్రానగర్, యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్, హైదరాబాద్ స్థిర నివాసం: వడనరసాపురం గ్రామం, రాంబిల్లి మండలం, గోవిందపాలెం పోస్టు, విశాఖపట్నం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్

## సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :శుక్రవారము జిల్లాలోని మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ ఎస్సి బాలుర వసతి గృహాన్ని సందర్శించి తరగతి తరగతి గదులు, భోజనశాల, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిగది లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థుల హాజరు శాతం , సిబ్బంది , వసతి గృహం లో ఉండే మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరము వికారాబాద్ పట్టణం లోని ఇందిరా నగర్ రేషన్ షాప్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు, బియ్యం, చక్కెర, తదితర వస్తువుల పంపిణీ విధానాన్ని సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్, పంపిణీ రికార్డులను పరిశీలించి సరుకులు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తనిఖీ చేశారు.లబ్ధిదారులకు ఏప్రిల్, మే , జూన్ మూడు నెలలకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి తూకం చేసి ఇచ్చే విధానాన్ని పరిశీలించారు. నాణ్యమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.తదనంతరము జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, ఔషధాల లభ్యతపై సమగ్రంగా పరిశీలించారు. వివిధ వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను తనిఖీ చేశారు.రోగులకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, డి ఎం సి ఎస్ మురలీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సుపరింతెన్డెంట్ రాజ్య లక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

## కేబుల్ న్యూస్ ఛానల జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు

పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

## చర్లపల్లి లోని నలంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో విద్యార్థులకు సే నో టు డ్రగ్స్ మరియు ఆంటీ బయోటిక్స్ రెసిస్టెన్స్ అనే అంశాల మీద ఉపన్యాస, క్విజ్ , పోస్టర్ ప్రసంటేషన్ పోటీలు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 10. (లోకల్ గైడ్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ, నల్లగొండ జిల్లా వారి ఆధ్వర్యంలో " డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంతనింగ్ డే" సందర్భంగా చర్లపల్లిలోని నలంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో విద్యార్థులకు "సే నో టు డ్రగ్స్" , "ఆంటీబయాటిక్స్ రెసిస్టెన్స్" అనే అంశాల మీద వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ , పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ యొక్క ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఇందులో గెలిచిన విద్యార్థులకు 11 వ తేదీనాడు అవగాహన కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేయడం జరుగుతుంది అని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద కాలేజ్ ప్రిన్సిపల్ పోలి రెడ్డి , ఏవో కృష్ణారెడ్డి , అధ్యాపకులు షెఫాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులతో జన్మదిన వేడుకలు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ టౌన్,ఏప్రిల్ 10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లోని మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన జన్మదిన వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, చదువులు, వారి ఆసక్తులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి, వారితో సన్నిహితంగా మమేకమయ్యారు. చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన కళాకృతులను ఎంపీ కి బహుమతిగా అందజేయగా, వాటిని స్వీకరించిన ఎంపీ వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి పిల్లలకు ప్రేమ, ఆదరణ, ప్రోత్సాహం అందించాలని ఎంపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొని ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్మల్ బస్ డిపో ముందు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్న ఆర్టీసీ ఉద్యోగులు.....

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1% డిఎ ను పెంచుతున్నట్లు ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (లోకల్ గైడ్) ఇంతకు ముందు 50.7% డిఎ ఉండగా, ఇపుడు దాన్ని 52.8% కి పెంపు పెరిగిన డిఎ జనవరి 1, 2026 నుండి అమలు గడిచిన మూడు నెలలకు గాను ఒక్కోనెలలో సప్లిమెంటరీ బిల్స్ ద్వారా చెల్లించనున్న ప్రభుత్వం పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీ పై ప్రతి నెల 2.82 కోట్ల రూపాయల అదనపు భారం చివరగా జూలై 2025 లో కూడా 2.1% డిఎ పెంచిన రాష్ట్ర ప్రభుత్వం. జూలై 2025 లో 48.6% నుండి 50.7% నికి పెంపుప్రస్తుతం పెరిగిన 2.1 శాతం డీఏ తో 52.8 % కి చేరింది..మే 2024 లో ఆర్పిఎస్ - 2017 అమలు తరువాత ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలు లేవు..డీఏ లో పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిఆర్టీసీ ఉద్యోగులకు డీఏ ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అభినందించిన ఆర్టీసీ ఎండీ ఇతర ఉన్నతాధికారులు.. ఆర్టీసీ లో పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు రీజియన్ లో ఆర్ ఎం లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని నిర్వహించారు..పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు..మంత్రి పొన్నం ప్రభాకర్ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఉన్న ఏకైక పెండింగ్ డీఏ ను ప్రభుత్వం విడుదల చేసింది..జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది..జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ లు భవిష్యత్ లో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుంది..తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో మొదటి నుండి ఆర్టిసి సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌల్యభం కేంద్రంగా పని చేస్తుంది..సంస్థకు ప్రధానంగా కార్మికుల సంక్షేమం పై వారికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణ కు ఆసుపత్రి అప్గ్రెడేషన్ ,కారుణ్య నియామకాలు,దీర్ఘ కాలంగా రిమూవ్ అయిన వారిని త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవడం ,కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించడం ,కొత్త బస్సులు కొనుగోలు లాంటి అనేక కార్యక్రమాలు చేస్తుంది..పెండింగ్ లో ఉన్న డీఏ 2.1 శాతం పెంచడం వల్ల గతంలో ఉన్న 50.7 శాతం నుండి 52.8 శాతానికి పెరిగింది..తెలంగాణ లో ఉన్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఇది ఉపయోగపడుతుందితెలంగాణ లో లైఫ్ లైన్ గా ఉన్న ఆర్టీసీ నీ మరింత ప్రజల్లోకి తీసుకెళ్లలా కృషి చేయాలి..ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు..ఆర్టీసీ సిబ్బంది ఎన్నోరోజులనుంచి ఎదురుచూస్తున్న డీఏ ను ఈరోజు ప్రకటించడం సంతోషమని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమమే మా ప్రధాన ధ్యేయని నాగిరెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈడీలు సిహెచ్.వెంకన్న, ఖుస్రో షా ఖాన్, రాజశేఖర్, సాల్మన్, ఎఫ్ఏ విజయపుష్ప, సి & ఏం శ్రీధర్, సిపిఎం ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నియామకాల్లో వివక్షను సహించబోం ...

మాదిగ న్యాయవాదులు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. (లోకల్ గైడ్) నల్గొండ జిల్లా మాదిగ న్యాయవాదుల సమావేశంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీగతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం బంధువుల జాడ పేరుతో రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా నల్గొండ మాదిగ న్యాయవాదుల సమావేశంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ హైకోర్టు ఎక్స గవర్నమెంట్ ప్లీడర్ కొమ్ము ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని న్యాయశాఖ మొదలు జిల్లాలో గల అన్నీ ప్రభుత్వ శాఖల్లో మరియు బ్యాంకుల్లోను న్యాయవాదులచే చేపట్టే జిపి ,ఏజీపీ ,ఏపీపీ, స్టాండింగ్ కౌన్సిల్స్, పేనల్ అడ్వకేట్స్ నియమాకాల్లో మాదిగ న్యాయవాదులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తూ లేని పక్షంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్చీఫ్ అడ్వైజర్ లాయర్ మల్లన్నకార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దోమలపల్లి శివకాంత్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల కామేశ్వర్ దర్శనం నరసింహ రాష్ట్ర కార్యదర్శి బర్రె సైదులు రాష్ట్ర ట్రెజరర్ కట్టెల శివకుమార్ జిల్లా నాయకులు బరిగల నాగేష్ తిరిగి నరేష్ ప్రతాప్ సంకటి యాదగిరి వలిగొండ కార్తీక్ నవీన్ దున్న లింగస్వామి కొత్తపల్లి నగేష్ మామిడి వెంకటేశ్వర్లు సురేందర్ పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయలు మోసం.... ముగ్గురు అరెస్ట్....



లోకల్ గైడ్ మాదాపూర్ :మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, శిక్షణ, మంచి జీతాలు ఇప్పిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు ఎరుకుల మహేశ్‌తో పాటు షేక్ నజీర్‌బాషా, కురపాటి ఉదయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుంచి రెడ్‌మీ నోట్ 14 ప్రో మొబైల్ ఫోన్, టీఎస్-07ఏఈ-5246 నంబర్ గల యమహా ఫసినో స్కూటీతో పాటు బ్యాంకు పాస్‌బుక్లు, చెక్‌బుక్లు, విజిటింగ్ కార్డులు, ఐడీ కార్డులు, క్యామెల్-క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సంబంధించిన రబ్బర్ స్టాంపులు, లెటర్‌హెడ్లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జనగామకు చెందిన మహేశ్ 2019 నుంచి 2024 వరకు పలు సంస్థల్లో పనిచేసిన అనుభవంతో ఉద్యోగార్థులను తప్పుడు హామీలతో ఆకర్షించి డబ్బులు వసూలు చేసే అక్రమ విధానాన్ని గమనించి, అదే తరహాలో 2024 ఆగస్టు 30న కూకట్‌పల్లిలోని మంజీరా ట్రినిటీ కార్పొరేట్ భవనంలో క్యామెల్-క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాధాపూర్‌లో మరో రెండు శాఖలు ప్రారంభించి, ఇతర నిందితుల సహకారంతో అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.80 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు వసూలు చేసి, కొందరి వద్ద రూ.3 లక్షల వరకు కూడా తీసుకున్నట్లు గుర్తించారు. మొత్తంగా సుమారు 452 మంది సంస్థలో చేరగా, వారిలో చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసినట్లు, ఇప్పటివరకు దాదాపు రూ.5 కోట్ల వరకు అక్రమంగా సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. శిక్షణ, ఉద్యోగాలు, జీతాలు ఇస్తామని చెప్పి కొంతకాలం తర్వాత జీతాలు చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వకుండా సంస్థ మూసివేసి పరారైనట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో ఏ2 రాంబాబు, ఏ3 షరీఫ్, ఏ5 శ్రీకాంత్‌రెడ్డి, ఏ6 మహిత, ఏ7 ఝాన్సీ, ఏ8 ప్రభాకర్, ఏ10 అబ్దుల్ రహీమ్ పరారీలో ఉన్నారని, వీరిపై మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు, ఏ1పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత దర్యాప్తులో



ఇంకా బాధితులు బయటపడే అవకాశం ఉందని, మోసం చేసిన మొత్తం కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. ఏసీపీ చి. శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్‌నాయక్, ఎస్ఐ కె. బాలరాం, ఎస్ఐ చ. సంతోష్‌కుమార్ తదితరులు ఈ కేసును ఛేదించినట్లు అధికారులు తెలిపారు.

